## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

3rd ANNIVERSARY CELEBRATIONS

సంపుటి: 03 సంచిక : 12 మంగళవారం, ఆగస్టు 6, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2




## రాష్ట్రంలో త్వరలో ఉప ఎన్నికలు!

**పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు తప్పదు**

**వారికి ప్రజా క్షేత్రంలోనే బుద్ధి చెబుతాం: కేటీఆర్**

**ఢిల్లీ న్యాయ నిపుణులతో బీఆర్ఎస్ బృందం భేటీ**

**హైకోర్టులో ఆలస్యమైతే సుప్రీంకెళ్లొచ్చని సూచన**

**కవిత బెయిల్ పిటిషన్‌పైవిచారణ రేపటికి వాయిదా**

న్యూఢిల్లీ, ఆగస్టు 5 : బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై ఆ పార్టీ అధినాయకత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత విషయంలో చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. తెలంగాణలో త్వరలోనే ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజాక్షేత్రంలోనే బుద్ధి చెబుతామన్నారు. ప్రస్తుతం ఆయన ఢిల్లీలో మకాం వేశారు. గతంలో ఒకసారి హరీశ్‌రావుతో కలిసి ఢిల్లీకి వచ్చి మూడు రోజులు న్యాయ నిపుణులతో చర్చించారు. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై ఢిల్లీ వేదికగానే న్యాయ పోరాటం చేస్తామని గత నెల 9న మీడియాతో చెప్పారు. త్వరలోనే మళ్లీ ఢిల్లీ వచ్చి రాష్ట్రపతి, లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్‌ను కలిసి పరిస్థితిని వివరిస్తామని కేటీఆర్ తెలిపారు. చెప్పినట్లుగానే

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణకు పెట్టుబడులు తీసుకురండి: సీఎం రేవంత్

**అమెరికాలోని తెలుగు రాష్ట్రాల ప్రవాసులకు పిలుపు**

**అమెరికా పర్యటనలో భాగంగా ఎన్ఆర్ఐలతో సమావేశం**

**అధికారంలోకి వచ్చిన తర్వాతే మళ్లీ వస్తానని చెప్పాను. నేను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా : సీఎం రేవంత్**

న్యూజెర్సీ/తెలంగాణ: రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు తీసుకురావడంలో భాగస్వాములు కావాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికాలోని తెలుగు రాష్ట్రాల ప్రవాసులకు పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా ఎన్ఆర్ఐలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "తెలంగాణ మీ జన్మభూమి, మీ దేశంలో మీరు పెట్టిన ప్రతి పెట్టుబడికి తప్పకుండా ప్రయోజనం ఉంటుంది. గత సంవత్సరం టీపీసీసీ అధ్యక్షుని హెూదాలో అమెరికాకు వచ్చాను. పదేండ్ల పాటు సాగిన దుష్పరిపాలనకు, విధ్వంసాలకు విముక్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే మళ్లీ వస్తానని చెప్పాను. నేను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా. ఇది ప్రారంభం మాత్రమే.. భవిష్యత్తు ప్రణాళికలతో తమ ప్రభుత్వం ముందుకు వెళుతుంది. తమ పరిపాలనపై ఎలాంటి అపోహలు, ఆందోళనలకు తావు లేదని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమ్మిళిత ఆర్థిక వృద్ధిని వేగంగా సాధించే తమ ప్రభుత్వం కొత్త పారిశ్రామిక విధానాన్ని తీసుకు వస్తుంది. నిధుల సమీకరణతో పాటు ఎక్కువ మందికి ఉపాధి కల్పన,

(మిగతా 2వ పేజీలో)





## నాగార్జున సాగర్ గేట్లు ఎత్తివేత

నల్గొండ: నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారటంతో సోమవారం అధికారులు ఆరు గేట్లు ఓపెన్ చేశారు. అంతకుముందు ప్రజలను అప్రమత్తం చేసేందుకు సైరన్ వేశారు. ఆరు గేట్లను ఐదు ఫీట్ల ఎత్తువరకు ఇరిగేషన్ అధికారులు తెరిచి దిగువకు నీటిని విడుదల చేశారు. ఒక్కో గేటు నుంచి 5-10 వేల క్యూసెక్కుల నీటిని విడుదల అవుతోంది. శ్రీశైలం నుంచి సాగర్‌లోకి వరద పోటెత్తుతోంది. నాగార్జునసాగర్ గరిష్ట నీటిమట్టం 590 అడుగులు కాగా ఇప్పటికే 580 అడగుల వరకు చేరుకుంది. ఆదివారం సాయంత్రం 6 గంటలకు నాగార్జునసాగర్‌లోకి 3,22,817 క్యూసెక్కుల నీరు చేరుతుండగా. కుడి, ఎడమ కాలువల ద్వారా విద్యుదుత్పత్తి చేస్తూ 37,873 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో నీటినిల్వ 576.1 అడుగుల్లో 271.9 టీఎంసీలకు చేరుకుంది. ప్రాజెక్టు పూర్తి నీటినిల్వ 312.05 టీఎంసీలు కాగా మరో 41 టీఎంసీలు చేరితే సాగర్ పూర్తిగా నిండిపోతుంది.



# పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం

**అధికార దర్పానికి దూరంగా.. ప్రజలకు దగ్గరగా!**

**కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి మార్గ నిర్దేశం**

అమరావతి, ఆగస్టు 5 : "గత ఐదేళ్లల్లో విధ్వంసం సృష్టించారు. చిన్న తప్పు జరిగితే సరి చేసుకోవచ్చు. కానీ పూర్తిగా విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మించడానికి చాలా కష్టపడాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. సోమవారం సచివాలయం వేదికగా జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలోని పరిస్థితులను గుర్తుచేస్తూ... భవిష్యత్తుకు పునాదులు వేయడంపై కలెక్టర్లకు, అధికారులకు దిశానిర్దేశం చేశారు. కీలకమైన అంశాలు ఆయన మాటల్లోనే... పబ్లిక్ పాలసీ ద్వారా ప్రజల జీవితాలు మారిపోతాయి. గ్రామాల్లో రోడ్లు, కరెంటు లేని రోజుల నుంచి డ్రైవర్ లేకుండా నడిచే కార్లు, సొంతంగా విద్యుదుత్పత్తి చేసే రోజులు వచ్చాయి. పబ్లిక్ పాలసీ చాలా పవర్ ఫుల్. మనం తీసుకునే నిర్ణయాలు రాష్ట్ర భవిష్యత్తును, భావితరాల భవిష్యత్తును మారుస్తాయి. పబ్లిక్ పాలసీలకు ఆ శక్తి ఉంటుంది. 1991 ఆర్థిక సంస్కరణలు ఇందుకు ప్రధాన ఉదాహరణ. ప్రస్తుతం ప్రపంచంలో ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ స్థాయికి చేరుకున్నాం. 2029 నాటికి 3వ అది పెద్ద ఆర్థిక వ్యవస్థకు చేరుకుంటాం. నా లెక్క ప్రకారం అందరం గట్టిగా కలిసి పని చేస్తే 2047 నాటికి ప్రపంచంలో నంబర్ వన్ ఎనకామిక్‌గా భారతదేశం ఉంటుంది. లేదంటే కనీసం 3 లేదా 2వ స్థానంలో ఉంటాం. ఆ రోజు మనం అప్పట్లో రూపొందించిన పబ్లిక్ పాలసీ 25 ఏళ్ల తర్వాత ఊహించని ఫలితాలు సృష్టిస్తోంది. ఇప్పుడు కలెక్టర్లుగా మీరు చేయబోయే పని భవిష్యత్తును సృష్టిస్తుంది. అందుకే గతాన్ని గుర్తు చేస్తున్నా.

**పనితీరు బాగుంటేనే...**

ఐఏఎస్ తర్వాత కలెక్టర్‌గా పని చేయడం

(మిగతా 2వ పేజీలో)

## డ్రోన్ల ద్వారా ఆహారం

**వయనాడ్‌లో వలంటీర్లకు పంపిణీ**

**'సూపర్ హీరో' ప్రజీశ్ మిస్సింగ్**

**బాధితుల రక్షణకు వెళ్లి గల్లంతు**

**బాధితులను కాపాడేందుకెళ్లి కనిపించకుండాపోయిన ప్రజీశ్**



వయనాడ్, ఆగస్టు 5: ప్రకృతి సృష్టించిన విలయానికి కేరళలోని వయనాడ్ అతలాకుతలమైంది. ఈ పరిస్థితుల్లోనే కొందరు యువకులు తమ ప్రాణాలకు తెగించి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. వారిలో ప్రజీశ్ ఒకరు. ముండక్కైలో కొండచరియలు విరిగిపడ్డాయని తెలియడంతో ప్రజీశ్.. తన జీపుతో రెండు సార్లు అక్కడికెళ్లి పలువురిని కాపాడి తీసుకొచ్చాడు. ఆ తర్వాత తన కుటుంబంతో సురక్షిత ప్రాంతానికి వెళ్తున్న సమయంలో మరోసారి అతడికి ఫోన్ వచ్చింది. సాయం కోసం ముండక్కైకి తన జీప్‌లో మరోసారి వెళ్లిన అతడు తిరిగిరాలేదు. చురాల్‌మల్ ప్రాంతంలోనే ఓ చోట ధ్వంసమైన

(మిగతా 2వ పేజీలో)



## జమ్మూ కశ్మీర్ అభివృద్ధి కాంగ్రెస్‌కు కనిపించట్లేదా?: కిషన్ రెడ్డి



## ఆప్ ప్రభుత్వానికి సుప్రీం షాక్

**ఎంసీడీలో నామినేటెడ్ సభ్యుల నియామక అధికారం ఎల్జీకే మంత్రిమండలి సలహాను పాటించనక్కర్లేదన్న ధర్మాసనం**

## రాష్ట్రంలో త్వరలో ఉప ఎన్నికలు!

నెల రోజులు తిరక్కముందే మరోసారి ఢిల్లీ వచ్చారు. ఈ సారి కేటీఆర్‌తోపాటు హరీశ్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, న్యాయవాది మోహిత్‌రావు ఉన్నారు. శనివారం సాయంత్రమే ఢిల్లీకి వచ్చిన బీఆర్‌ఎస్ నేతలు ఆది, సోమవారాలు పూర్తిగా ఎమ్మెల్యేల ఫిరాయింపులపైనే దృష్టి కేంద్రీకరించారు. అందులో భాగంగానే సోమవారం రాజ్యాంగ నిపుణులు చెట్పట్ ఆర్యమా సుందరాన్ని కలిశారు. మణిపూర్‌కు సంబంధించిన ఎమ్మెల్యేల ఫిరాయింపులు సహా సుప్రీంకోర్టు పలు తీర్పులు ఇచ్చిందని ఆర్యమా సుందరం బీఆర్‌ఎస్ బృందానికి తెలిపారు. గతంలో మాదిరిగా అనర్హత వేటు విషయంలో నిర్ణయం తీసుకోకుండా స్పీకర్ ఎక్కువకాలం నాన్చలేరని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణలో ముగ్గురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటుకు సంబంధించి హైకోర్టులో వేసిన పిటిషన్‌తో పాటు స్పీకర్‌కు చేసిన ఫిర్యాదు, సంబంధిత పత్రాలను బీఆర్‌ఎస్ నేతలు న్యాయ నిపుణులకు అందించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నందున హైకోర్టు సైతం ఎక్కువ కాలం వాయిదా వేసే అవకాశం లేదని న్యాయ నిపుణులు తెలిపారు. హైకోర్టు నిర్ణయం త్వరగా ప్రకటించకుంటే సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం ఉందని స్పష్టం చేశారు. కాగా, సుప్రీంకోర్టు తీర్పులతోపాటు న్యాయ కోవిదులు, రాజ్యాంగ నిపుణులు చెబుతున్న సలహాలు, సూచనల మేరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ వెల్లడించారు. తెలంగాణలో తప్పనిసరిగా ఉప ఎన్నికలు వస్తాయన్నారు. త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. హైకోర్టు లేదా సుప్రీంకోర్టు ద్వారా నెల రోజుల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు అంశం తేలిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజాక్షేత్రంలోనే బుద్ధి చెబుతామన్నారు.

## తెలంగాణకు పెట్టుబడులు తీసుకురండి: సీఎం రేవంత్

నైపుణ్యాల వృద్ధికి అందులో సమానమైన ప్రాధాన్యమిస్తాం. ఎన్నికల ముందు మాపై ఎంతో విష ప్రచారం జరిగింది. గిట్టని వాళ్లందరూ అసలు కాంగ్రెస్ అధికారంలోకి రాదన్నారు.వచ్చినా అది ఉండనే ఉండదన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి మందగిస్తుందంటూ లేని పోని అపోహలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే వాళ్లకు తగిన బుద్ధి చెప్పాం. అబద్ధాలకోరుల మాటలు తప్పని మరోసారి నిరూపిస్తాం. హైదరాబాద్‌ను భారతదేశంలోనే కాదు.. ప్రపంచంలోనే అగ్రగామి నగరంగా అభివృద్ధి చేసేందుకు పోటీ పడతాం. తెలంగాణలో మెట్రో కోర్ అర్బన్‌తో పాటు, సెమీ అర్బన్, రూరల్ క్లస్టర్లుగా విభజించి పెట్టుబడులకు ప్రత్యేకమైన వ్యవస్థలను రూపొందిస్తున్నాం" అని అన్నారు.

## జమ్మూ కశ్మీర్ అభివృద్ధి కాంగ్రెస్‌కు కనిపించట్లేదా?: కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ/హైదరాబాద్, ఆగస్టు 5 : గత ఐదేళ్లలో బీజేపీ పాలనలో జరిగిన జమ్మూ కశ్మీర్ అభివృద్ధి కాంగ్రెస్ కనిపించడం లేదా అని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, జమ్మూ కశ్మీర్ బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జ్ కిషన్ రెడ్డి ప్రశ్నించారు. జమ్మూకశ్మీర్ అభివృద్ధికి అడ్డుగా ఉండి, అక్కడి ప్రజల స్వేచ్ఛకు సంకెళ్లుగా మారిన ఆర్టికల్ 370 రద్దు చేయడాన్ని కాంగ్రెస్ 'బ్లాక్ డే'గా పరిగణించడంపై మండిపడ్డారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 2019 వరకు కశ్మీర్‌లో అశాంతికి, అభివృద్ధి జరగకపోవడానికి కాంగ్రెస్సే కారణమన్నారు. వెనుకబాటు, కుటుంబ రాజకీయాల నుంచి జమ్మూ కశ్మీర్‌కు స్వతంత్రత కల్పించినందుకు 'బ్లాక్ డే' నిర్వహిస్తున్నారా అంటూ కాంగ్రెసను నిలదీశారు. కాగా, ఎన్నికల హామీ మేరకు రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌వీ సుభాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రెండు దఫాలుగా రుణమాఫీ అమలు చేసినట్లు ప్రకటించినా, ఇప్పటికీ వేలాది మంది రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో తాము ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రానికి పెద్ద సంఖ్యలో రైతులు ఫోన్లు చేసి రుణమాఫీ అమలు కాలేదని వాపోతున్నారని వివరించారు.

## డ్రోన్ల ద్వారా ఆహారం

అతడి జీపు కనిపించింది. ప్రజీశ్ ఆచూకీ తెలియరాలేదని స్థానికులు చెబుతున్నారు. 'ఎవరికే సాయం కావాలన్నా ప్రజీశ్ ముందుండే వాడు. కొందరినైనా కాపాడాలంటూ ఆరోజు వెళ్లాడు. అతడే మా సూపర్ హీరో' అని స్థానికులు కన్నీళ్లు పెట్టుకున్నారు. కాగా, వయనాడ్ విపత్తు మృతుల సంఖ్య 222కు చేరినట్లు కేరళ ప్రభుత్వం వెల్లడించింది.

## ఆప్ ప్రభుత్వానికి సుప్రీం షాక్

### ఎంసీడీలో నామినేటెడ్ సభ్యుల నియామక అధికారం ఎల్జీకే

### మంత్రిమండలి సలహాను పాటించనక్కర్లేదన్న ధర్మాసనం



న్యూఢిల్లీ/చెన్నై, ఆగస్టు 5: ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో పెద్ద దెబ్బ తగిలింది. చట్టం ప్రకారం ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్(ఎంసీడీ)లో సభ్యులను నామినేట్ చేసే అధికారం లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్జీ)కే ఉందని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం తేల్చిచెప్పింది. ఈ విషయంలో రాష్ట్ర మంత్రిమండలి సలహా, సూచనలను ఎల్జీ పట్టించుకోనవసరం లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు జస్టిస్ నరసింహ, జస్టిస్ జేబీ పార్దీవాలాలతో కూడిన ధర్మాసరం సోమవారం తీర్పు చెప్పింది. 10 మంది సభ్యులను ఎల్జీ నామినేట్ చేయడాన్ని సవాలు చేస్తూ ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ పిటిషన్‌పై విచారణను 15 నెలల క్రితమే పూర్తిచేసిన సుప్రీంకోర్టు అప్పుడు రిజర్వు చేసిన తీర్పును తాజాగా వెల్లడించింది. ప్రత్యేక పరిజ్ఞానం ఉన్న వ్యక్తులను ఎంసీడీకి నామినేట్ చేసే అధికారాన్ని ఎల్జీకి కల్పిస్తూ 1993లో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం-1957కు సవరణలు చేశారని ధర్మాసనం తెలిపింది. ఎంసీడీలో 250 మంది ఎన్నికైన, 10 మంది నామినేటెడ్ సభ్యులు ఉంటారు. 2022 డిసెంబరులో జరిగిన ఎంసీడీ ఎన్నికల్లో ఆప్ విజయం సాధించింది. మెజారిటీ మార్కు 126 స్థానాలు కాగా, ఆప్ 134, బీజేపీ 104, కాంగ్రెస్ 9 స్థానాలు గెలుపొందాయి. అనంతరం 10 మంది సభ్యులను ఎల్జీ నామినేట్ చేయగా, మంత్రిమండలి సూచించిన వ్యక్తులను ఎల్జీ నామినేట్ చేసేలా ఆదేశించాలని కోరుతూ ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం కోర్టును ఆశ్రయించింది. కాగా, ఎంసీడీలో సభ్యులను నామినేట్ చేసే అధికారాన్ని ఎల్జీకి ఇవ్వడం వల్ల ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన స్థానిక సంస్థను ఆయన అస్థిర పరిచే అవకాశం ఉందని విచారణ సందర్భంగాసుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో, తాజా తీర్పు ప్రజాస్వామ్యానికి పెద్ద దెబ్బ అని ఆప్ పేర్కొంది. విచారణ సందర్భంగా సీజేఐ, జడ్జిలు చేసిన వ్యాఖ్యలకు ఈ తీర్పు పూర్తి భిన్నంగా ఉందని ఆప్ ఎంపీ సంజయ్‌సింగ్ అన్నారు.

### యూట్యూబ్ ఛానళ్ల నియంత్రణకు మద్రాస్ హైకోర్టులో పిల్

యూట్యూబ్ చానళ్ల నియంత్రణకు తగిన విధివిధానాలు రూపొందించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై స్పందించాలని మద్రాసు హైకోర్టు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. చెన్నైకి చెందిన పార్తీబన్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిల్‌లో.. యూట్యూబ్ ఛానళ్లను నియంత్రించే విధానం లేకపోవడంతో ఆయా ఛానళ్లు క్రిమినల్ కేసులపై ఇష్టానుసారంగా ప్రసారం చేస్తున్నాయని, ఇది పోలీసుల విచారణపై ప్రభావం చూపుతోందని అన్నారు. ఈ ఛానళ్ల నియంత్రణకు విధివిధానాలు రూపొందించేలా ఆదేశాలు జారీచేయాలని అభ్యర్థించారు.

# పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం

ప్రతి అధికారికీ పెద్ద డ్రీమ్. దాదాపు 35 సంవత్సరాల ఐఏఎస్ సర్వీసలో ఒక మూడేళ్లు కలెక్టర్‌గా పని చేయాలని అనుకుంటారు. నేనైతే 5 ఏళ్లు కొనసాగించేవాడిని. జిల్లాల్లో పరిపాలన గాడిలో పడాలంటే కలెక్టర్లు ఎక్కువ కాలం ఉండాలి. ఇప్పుడు కూడా అదే కొనసాగిస్తాం. పని చేయకపోతే కలెక్టర్ పోస్టు గ్యారంటీ లేదు. నన్ను తప్పుగా అనుకోవద్దు. మీ పనితీరు, వచ్చే ఫలితాలను బట్టి నేను ప్రోత్సహిస్తాను. కలెక్టర్లుగా మీరు చేసే పని మీ జీవితంలో మీకు ఎప్పుడూ గుర్తుండి పోవాలి. మీ వద్దకు ఏ పని వచ్చినా మానవతా దృక్పథంతో ఆలోచించి చేయండి. 'ఇటీవల ఇలాంటి కలెక్టర్‌ను చూడలేదు' అని ప్రజలు అనుకోవాలి. సంపద సృష్టించడం, సంక్షేమాన్ని సక్రమంగా అమలు చేయడం వంటివి చేయాలి. దీనికోసం డబ్బులు కూడా లేవు. గతంలో ఇలాంటి పరిస్థితుల్లోనే... విన్నూతంగా బీవోవోటీ, పీపీపీ తీసుకొచ్చాం. ఇలాంటి విన్నూత ఆలోచనలను కలెక్టర్లు శాఖల వారీగా చేయాలి. మనం ఇప్పటికే నెలకు రూ.2737 కోట్ల పింఛన్లు ఇస్తున్నాం. అంటే... ఐదేళ్లల్లో రూ.1.64 లక్షల కోట్లు ఇస్తున్నాం. గత ప్రభుత్వం బటన్ నొక్కడం తప్ప ప్రజల్ని ఎప్పుడూ నేరుగా కలిసి పరామర్శించింది లేదు.

### మానవతా దృక్పథంతో...

గంటల తరబడి మీటింగ్‌లు ఉండవని ముందే చెప్పాను. రూల్స్ మాత్రమే కాకుండా... మానవతా దృక్పథంతో కూడా అధికారులు ఆలోచించాలి. కేవలం రూల్స్ చట్రంలో ఆలోచనలు చేస్తే ప్రజల సమస్యలు పరిష్కారం కావు. అధికారం ఉంది కాదా అని పెత్తనం చెలాయిస్తానంటే కుదరదు. కిందస్థాయి అధికారులతో సామరస్యంగా పని చేయించుకోండి. అలాగే.. పని చేయించడంలో రాజీపడొద్దు. కలెక్టర్లు వర్చువల్ గవర్నెన్స్ అలవాటు చేసుకోవాలి. వాట్సాప్ గ్రూప్స్ తయారు చేసుకోవాలి. ప్రభుత్వం ఒక యాప్‌ను తీసుకురావాలని చూస్తోంది. దాని ద్వారానే కలెక్టర్లకు, పోలీసులకు, ఎమ్మార్వోలకు ఆదేశాలు ఇవ్వాలని భావిస్తున్నాం. ఇప్పటికే టాటా గ్రూప్ ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. మంత్రులమంతా వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసుకున్నాం. సీఎంవోకూ గ్రూప్ ఉంది. దీనివల్ల రియల్‌టైమ్ గవర్నెన్స్‌కు వెసులుబాటు ఉంటుంది.

### ఐదేళ్లల్లో ఇబ్బందులు పడ్డా...

మేము ఈ ఐదేళ్లలో తీవ్ర ఇబ్బందులు పడ్డాం. అందుకే ప్రజలు చారిత్రాత్మక విజయాన్ని అందించారు. మాపై చాలా ఆశలు పెట్టుకున్నారు. అధికారంలోకి వచ్చి దాదాపు 50 రోజులవుతుంది. పునర్నిర్మాణం చేయాలంటే చాలా సమస్యలున్నాయి. కొన్ని శాఖలు రాష్ట్రాభివృద్ధికి దోహదం చేస్తాయి. అభివృద్ధి జరిగితే ఆదాయం వస్తుంది. ఆదాయం వస్తే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టగలం. అభివృద్ధిలోనే ప్రజలకు సంతృప్తి ఉంటుంది. ఒకవైపు అభివృద్ధి చేయాలి.. ప్రజలు మెచ్చే పాలన ఇవ్వాలి. అది కేవలం సీఎం, డిప్యూటీ సీఎం, అధికారులే కాదు చిట్టచివరి రాజకీయ నాయకులు కూడా ప్రభుత్వ ఇమేజ్‌ను నిర్దేశిస్తారు. సరైన వ్యక్తిని సరైన స్థానంలో పెట్టి, తద్వారా మెరుగైన పాలన అందించడం సీఎంగా నాపై, డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్‌కు ఆ బాధ్యత ఉంది. నా పని తీరును ఎప్పటికప్పుడు విశ్లేషించుకుంటాను. ఇంకా నేర్చుకుంటున్నానని పవన్ కూడా అన్నారు.

### ఐదేళ్లు నష్టపోయాం..

రాష్ట్ర విభజన కంటే 2019-24 అడ్మినిస్ట్రేషన్ వల్ల చాలా నష్టపోయాం. ఈ రోజు మనం రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నాం. నేను పార్టీ కార్యాలయానికి వెళ్లి మూడు గంటలపాటు కూర్చుంటే 5 వేల ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో సగం భూ సమస్యలపైనే ఉన్నాయి. ఇది ఎవరి తప్పు? ప్రతి రికార్డునూ అనుమానంతో చూడాల్సిన పరిస్థితి! అందుకే తొలి మంత్రివర్గ సమావేశంలో ల్యాండ్ టైటిల్ చట్టాన్ని రద్దు చేశాం. సర్వే రాళ్లకోసం ఖరీదైన గెలాక్సీ గ్రానైట్ స్టోన్‌లు కొని... వాటిపైన ఆయన ఫొటో వేసుకోవాలన్న ఆలోచన వచ్చిదంటే మనం అందరం ఆలోచించాలి.

### 'ఫేక్'లను వదిలేది లేదు..

కలెక్టర్లు మంచి పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలి. చెడు వచ్చినప్పుడు కూడా వెంటనే స్పందించి... వాస్తవాలను బయటపెట్టాలి. (ఈ సందర్భంగా భట్టిప్రోలు సంఘటన వీడియో ప్రదర్శించారు.) సమాజంలోకి ఫేక్ ఫెలోస్ వచ్చారు. 36 మందిని చంపేశారని ఢిల్లీ వెళ్లి ధర్నా చేశారు. ఎఫ్ఐఆర్‌లు అడిగితే ఇప్పటి వరకూ ఇవ్వలేదు. రాజకీయ నాయకులు పేపర్లు, టీవీలు పెట్టుకుని, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసి ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. ఇది క్షమారహితం. ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదు.

### ప్రతి కార్యాలయానికీ సౌర విద్యుత్ కళ

రాష్ట్రంలో విద్యుత్తు కోతలు అనేమాట వినబడేందుకు వీల్లేదు. అదే సమయంలో చౌకగా నాణ్యమైన విద్యుత్తు వినియోగదారులకు దక్కాలి. రాష్ట్రంలో హైబ్రీడ్ విద్యుత్తు వినియోగానికి వెళ్లాల్సి ఉంది. వీలైనంతవరకు సోలార్, విండ్ హైబ్రీడ్ విద్యుదుత్పత్తిని చేపడదాం. కేంద్రం అమలుచేస్తున్న సోలార్ విద్యుత్తు పథకాలను అందిపుచ్చుకుందాం. సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకుందాం. రాష్ట్రంలో వెయ్యి నుంచి రెండు వేల ఫీడర్ల పరిధిలో మినీ సోలార్ గ్రిడ్‌లను ఏర్పాటు చేయడం ద్వారా .. విద్యుత్తు ట్రాన్స్‌మిషన్ నష్టాలను భారీగా తగ్గించవచ్చు. ప్రవాహ నష్టాలు ఒక శాతానికి తగ్గించవచ్చు. దీనివల్ల పగటిపూట తొమ్మిదిగంటలపాటు వ్యవసాయానికి ఉచితంగా నిరంతరాయంగా కరెంటును సరఫరా చేయగలుగుతాం. గత ప్రభుత్వంలో విద్యుత్ వాహనాలను ప్రోత్సహించలేదు. ఈ వాహనాల చార్జింగ్ స్టేషన్లను కూడా తగ్గించారు. చార్జింగ్ స్టేషన్లలో నాడు విద్యుత్తు చార్జీలను భారీగా పెంచేశారు. రాష్ట్రంలో విద్యుత్తు వాహనాల వినియోగాన్ని పెంచాలి. రవాణా రంగంలోనూ విద్యుత్తు వాహనాలను ప్రోత్సహించాలి. విద్యుత్తు వాహనాల ప్రోత్సాహానికి ప్రత్యేక విధానం




తీసుకురావాలి.

### సాగుకు సాంకేతికతను జోడించాలి

రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు సృజనాత్మక ఆలోచనలు చేయాలి. వ్యవసాయంలో పెట్టుబడులు తగ్గించి, రైతులకు ఆదాయం పెంచేందుకు ప్రకృతి సేద్యాన్ని, శాస్త్రీయ వ్యవసాయ విధానాలను అనుసరించాలి. ప్రజల ఆహార అలవాట్లలో మార్పులొచ్చాయి. పోషక పదార్థాలకు జనం అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో హైప్రొటీన్ పంట ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉంది. వరి, రాగి, జొన్న, సజ్జ వంటి తృణధాన్యాల్లో నాణ్యమైన ఆహార ఉత్పత్తులు సాధించడానికి ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం పెంచాలి. రానున్న ఐదేళ్లలో రాష్ట్రంలో 20లక్షల హెక్టార్ల మేర ప్రకృతి సేద్యం పద్ధతిలో పండించాలి. రాష్ట్రవ్యాప్తంగా ప్రకృతి సాగును మరింత విస్తరించాలి. గతంలో పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సాహించాం. పామాయిల్, కోకో పెంచాం. ఉద్యాన పంటల్లో అధిక ఉత్పత్తులు చూస్తున్నాం. మామిడి, అరటి, డ్రాగన్ ఫ్రూట్ క్లస్టర్లు ఏర్పాటవుతున్నాయి. వ్యవసాయంతోపాటు డెయిరీ రంగాన్ని మరింత ప్రోత్సహించాలి. డెయిరీ ఫామ్‌లు నిర్మించుకోవటానికి 'నరేగా' నిధులివ్వాలి. గతంలో రైతులకు ఉచితంగా భూసార పరీక్షలు నిర్వహించి, ఉచితంగా సూక్ష్మపోషకాలు అందించాం.

### డ్రోన్ టెక్నాలజీ ఉపయోగించాలి

వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. డ్రోన్లతో పురుగుమందులు పిచికారి చేస్తే.. రైతులకు అనవసరపు శ్రమ, ఖర్చు తగ్గుతాయి. డ్రోన్లతో నిరుద్యోగ యువతకు ఉపాధి కూడా లభిస్తుంది. ఏపీలో డ్రోన్ తయారీ పరిశ్రమ ఏర్పాటుపైనా కేంద్ర విమానయానశాఖ మంత్రితో చర్చించాలి. వ్యవసాయంలో పెట్టుబడులు తగ్గించి, రైతుల ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాలి. సాగు ఖర్చు తగ్గిస్తే.. రైతులకు నష్టాలను నివారించగలుగుతాం. ఇందుకోసం వ్యవసాయ అనుబంధ శాఖలు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా, మార్కెట్ లింకింగ్ కల్పించాలి. అడవులు పెంచాలి. అటవీశాఖలో మంచి అధికారులు ఉన్నారు. అడవులను, వన్యప్రాణులను సంరక్షించాలి. అటవీ ప్రాంతాలతో పాటు నగరాల్లోనూ పచ్చదనం పెంపుదలకు మొక్కలు విరివిగా నాటాలి.

### ప్రతినెలా 10న 'పేదల సేవలో'..

ప్రతి నెలా 10వ తేదీన 'పేదల సేవ'లో కార్యక్రమం చేపట్టాలి. పేదలతో అనుసంధానం కావాలి. వారి పరిస్థితిని అర్థం చేసుకుంటేనే సరిగ్గా పని చేయగలుగుతాం. ఏం చేస్తే పేదరికం పోతుందో కలెక్టర్లు ఆలోచించాలి. పేదరికం లేని సమాజమే మా ప్రభుత్వం నిర్దిష్టమైన ఆలోచన. పీ-4 మోడల్ అనేది (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్స్ పార్టనర్‌షిప్) విధానం తీసుకువస్తున్నాం. సమాజంలో టాప్ 10 శాతం డబ్బులు సంపాదించిన వారు... చిట్టచివరి 20 శాతం వారిని దత్తత తీసుకుని, వారిని తీర్చిదిద్దే బాధ్యత ఇవ్వబోతున్నాం. మనమంతా చిన్న గ్రామాల్లో పుట్టిన వాళ్లమే. ఇప్పుడు సమాజంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాం. కానీ... మనతోటి వారు ఇప్పటికీ అదే ఊళ్లో రూ.100 లేదా రూ.200 సంపాదించలేని పరిస్థితుల్లో ఉన్నారు. వాళ్లపై ఫోకస్ చేద్దాం. ప్రతి కలెక్టర్ కొన్ని ప్రిన్సిపల్స్ ఫాలో అవ్వాలి. జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా చేయాలి. కేంద్రం 2047 విజన్ విడుదల చేసింది. మనం కూడా అక్టోబరు 2న మన విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తున్నాం.

### ఆకస్మిక తనిఖీలు చేస్తా...

1995 నాటి సీబీఎన్‌ను చూస్తారని ఇప్పటికే చెప్పాను. ఆకస్మిక తనిఖీల్లో అధికారులకు అన్నీ స్పష్టంగా వివరించేవాడిని. ఆ తర్వాత మీడియాలో చూపించేవాళ్లం. అదంతా ఆ రోజుల్లో జరిగింది. రాష్ట్రంలో ఒక కుటుంబానికి ఏం అవసరమో అవన్నీ ప్రభుత్వం తరఫున అందించాలి. అలాగే ఒక గ్రామానికి ఏం అవసరమో అవన్నీ అందిస్తాం. కలెక్టర్లందరూ యువతకు ఉపాధి కల్పించాలి. దానికే తొలి ప్రాధాన్యం ఇవ్వాలి. సంప్రదాయ పద్ధతిలో కాకుండా... వినూత్నంగా ముందుకు వెళ్లాలి.

### పోలవరం... విధ్వంసం!

2021లో పూర్తికావాల్సిన పోలవరం ప్రాజెక్టు ఇప్పుడు 2027కో.. 2028కో పూర్తయ్యేలా ఉంది. ఈ జాప్యంతో ప్రజల ఆస్తికి తీవ్రనష్టం వాటిల్లింది. పోలవరం హైడల్ ప్రాజెక్టు పూర్తి కాలేదు. దీనివల్ల రూ.4737కోట్ల మేర నష్టం వాటిల్లింది. రూ.460 కోట్లతో పూర్తయిన డయాఫ్రమ్‌వాల్ దెబ్బతినడంవల్ల రూ.990 కోట్లతో మరో డయాఫ్రమ్‌వాల్ నిర్మించాల్సి వస్తోంది. అసమర్థ నిర్ణయాలవల్ల రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. రూ.పదిలక్షల కోట్ల అప్పులను వడ్డీతో సహా తీరుస్తూ సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన బాధ్యత మనపై పడింది. సోలార్ విద్యుత్తు ఒప్పందాలను గత ప్రభుత్వం అనాలోచితంగా రద్దు చేసింది. దీనివల్ల కరెంటును వాడకుండానే, న్యాయస్థానం ఆదేశాల మేరకు ఒప్పందాలను అమలు చేయాల్సి వచ్చింది. తద్వారా రూ. వేల కోట్ల ప్రజాధనం వృథా అయింది.

# బంగ్లాదేశ్ ప్రధాని నివాసం, సీజే నివాసం,పార్లమెంటుల్లో విధ్వంసం

## ప్రధాని షేక్ హసీనా రాజీనామా.. పార్లమెంటు రద్దు.. ఖలీదా జియా విడుదల

ఢాకా/న్యూఢిల్లీ, ఆగస్టు 5: సర్కారీ కొలువుల్లో 30% కోటా నిరసనలతో దేశవ్యాప్తంగా ఆందోళనలు అట్టుడికిపోతుండడంతో.. నాటకీయ పరిణామాల మధ్య బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేశారు. హింస అదుపులోకి రాకపోవడం.. ఆందోళనకారులు వేల సంఖ్యలో ప్రధాని అధికారిక నివాసం 'గణభవన్' వైపు చొచ్చుకువస్తుండడంతో.. పరిస్థితి చేయిదాటిపోయే ప్రమాదముందంటూ ఆర్మీ అధికారులు చేసిన హెచ్చరికలతో ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా ఆందోళనలుఉధృతమైన వేళ.. ఆమె తన పదవికి రాజీనామా చేసి.. ప్రత్యేక విమానంలో భారత్‌కు బయలుదేరారు. జాతినుద్దేశించి ప్రసంగించడానికి కూడా సైన్యాధికారులు ఆమెకు అవకాశం ఇవ్వలేదు..! హసీనా తన సోదరి రెహనాతో కలిసి ఆర్మీ హెలికాప్టర్‌లో ఎయిర్‌బేసకు.. అక్కడి నుంచి మిలటరీ రవాణా విమానం(సీ-130జే)లో భారత్‌కు బయలుదేరారు. 3.30 గంటల సమయంలో.. హసీనా భారత సరిహద్దుల్లోకి ప్రవేశించారని నిర్ధారించుకున్నాక.. ఆమె రాజీనామా చేసినట్లు ఆర్మీ చీఫ్ ప్రకటించారు. ఆ తర్వాత జాతినుద్దేశించి ప్రసంగించారు. నిరసనకారులు ఆందోళనలను విరమించాలని, కర్ఫ్యూను ఎత్తివేస్తున్నామని ప్రకటించారు. ఆదివారం నుంచి సస్పెండ్ చేసిన ఇంటర్నెట్ కనెక్షన్‌ను తిరిగి పునరుద్ధరించినట్లు పేర్కొన్నారు. అధికారికంగా మిలటరీ ప్రభుత్వం ఏర్పడుతుందని వెల్లడించారు. అప్పటి దాకా నిరసనలు వ్యక్తం చేస్తున్న ఆందోళనకారులు.. ఒక్కసారిగా సంబురాలు జరుపుకొన్నారు. అదే సమయంలో ప్రధాని అధికారిక నివాసం సహా.. అధికార అవామీ పార్టీ నేతల ఇళ్లు, ఆస్తులను ధ్వంసం చేశారు. మీడియా కార్యాలయాలపైనా దాడులు జరిగాయి. అధికారపక్షానికి మద్దతిచ్చే వ్యాపారుల దుకాణాలు, పరిశ్రమలు లూటీ అయ్యాయి. దాంతో ఢాకా సహా.. దేశంలోని ప్రధాన నగరాలు నిప్పుల కుంపటిగా మారిపోయాయి. మరోవైపు భారత్ చేరిన హసీనా.. ఘజియాబాద్‌లోని బివండీ ఎయిర్‌ఫోర్స్ బేస్ వద్ద దిగారు. ఆ వెంటనే.. జాతీయ భద్రత సలహాదారు అజిత్ ధోబాల్, వైమానిక దళం అధికారులు అక్కడికి చేరుకున్నారు. హసీనా ఢిల్లీ మీదుగా లండన్ వెళ్లాలని నిర్ణయించుకున్నా.. బ్రిటన్ ప్రభుత్వం అందుకు అంగీకరించలేదని.. దాంతో హసీనా కొంతకాలం భారత్‌లోనే ఉండనున్నారు. దేశంలో రిజర్వేషన్లపై జరుగుతున్న ఆందోళనల కట్టడిలో భాగంగా హసీనా.. నిరసనల్లో మృతిచెందిన 34 మంది కుటుంబ సభ్యులతో ఉదయం 10.30కు తన అధికారిక నివాసంలో భేటీ అయ్యారు. అప్పటి నుంచి పరిణామాలు వేగంగా మారిపోయాయి. మధ్యాహ్నానికి దేశవ్యాప్తంగా ఆందోళనలు



ఉధృతమయ్యాయి. దాంతో ఆర్మీ చీఫ్ వకార్-ఉజ్-జమా(హసీనాకు బంధువు) ప్రధాని నివాసానికి చేరుకుని, పరిస్థితిని వివరించారు. ఆయన సూచన(45 నిమిషాల అల్టిమేటం జారీ చేశారని బంగ్లాదేశ్ పత్రికలు పేర్కొంటున్నాయి) మేరకే మధ్యాహ్నం 3 గంటల సమయంలో హసీనా రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. మధ్యాహ్నం 3.35 సమయంలో ఆర్మీ చీఫ్ వకార్ జాతినుద్దేశించి ప్రసంగించారు. ఆ తర్వాత ఆయన ప్రభుత్వ ఏర్పాటు విషయమై చర్చించేందుకు అధ్యక్షుడు షాబుద్దీన్ నివాసానికి వెళ్లారు. తర్వాత అధ్యక్షుడు.. పార్లమెంటును రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్మీ చీఫ్ ప్రసంగం తర్వాత కొంత సేపు వీధుల్లో సంబరాలు జరుపుకొన్న ప్రజలు.. ఆ వెంటనే మళ్లీ విధ్వంసకాండకు దిగారు. ప్రధాని అధికారిక నివాసంలోకి వందల మంది చొరబడ్డారు. అక్కడ దొరికిన వస్తువును దొరికినట్లు తస్కరించారు. ప్రధాని అధికార నివాసంలోని ల్యాన్‌లో విద్యార్థులు విలాసంగా కూర్చున్న ఫొటోలు, స్విమ్మింగ్‌పూల్‌లో ఈత కొడుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అదే సమయంలో హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కమాల్ ఇంటికి నిప్పుపెట్టారు. హసీనా తండ్రి, బంగ్లాదేశ్ లిబరేషన్ నాయకుడు, బంగబంధు ముజీబ్-ఉర్-రెహ్మాన్ భారీ విగ్రహం పైకెక్కిన ఆందోళనకారులు.. తల భాగాన్ని సుత్తెతో మోది, పాక్షికంగా ధ్వంసం చేశారు. రాత్రి 7.30 సమయంలో బుల్డోజర్‌తో తిరిగి వచ్చిన ఆందోళనకారులు.. ఆ విగ్రహాన్ని నేలమట్టం చేశారు. ఢాకాలోని అవామీ లీగ్ కార్యాలయం సుధాసదన్‌కు, బంగబంధు మ్యూజియానికి, ఇందిరాగాంధీ కల్చరల్ సెంటర్‌కు నిప్పుపెట్టారు. బంగ్లాదేశ్ ప్రధాన న్యాయమూర్తి ఇంట్లోనూ విధ్వంసం సృష్టించారు. ఆ తర్వాత పార్లమెంట్ భవనంలోకి చొచ్చుకువెళ్లారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఢాకా విమానాశ్రయాన్ని ఆరు గంటల పాటు మూసివేశారు.

# ఎల్కతుర్తి మండలంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలు

ఎల్కతుర్తి ఆగస్టు5 జనసముద్రం న్యూస్: ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరిగినటువంటి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఎల్కతుర్తి పంచాయతీరాజ్ శాఖ అధికారురుల ఆధ్వర్యంలో ఎల్కతుర్తి చింతలపల్లి గ్రామ ప్రజలకు అవగాహన కలిగించే విధంగా ర్యాలీ నిర్వహించిన అధికారులు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు స్వచ్ఛదనం పచ్చదనం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న హనంకొండ జిల్లా పరిషత్ సీఈఓ ఎం. విద్య లత మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం మన గ్రామం, పరిసర ప్రాంతాలు మరియు పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటే మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా బోధవ్యాధి మెదడు వ్యాపు మొదలగును వ్యాధులను అరికట్టేల విధిగా చెట్లు నాటి కాలుష్య ని వరించేందుకు కృషి చేయాలని కాబట్టి వీటన్నిటి గురించి ఇంకా ఎక్కువ అవగాహన పెంచి అందరి ఇళ్లల్లో కూడా దొమ్మల బెడద లేకుండా , పూలకుండీలు తదితర పాత్రలలో నీరు నిలవ లేకుండా చూసుకోవాలి. కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అందరు కూడా కార్యక్రమం లో ఈ 5 రోజులు మీరు ముందుండి మీ ఇంటి చుట్టుపక్కల ఉన్న వాళ్ళందరికీ కూడా ఇది తెలియచేసి వాలంటీర్స్ కానీ పిల్లలు కానీ ప్రజలు ముందుకు వచ్చి సహకారం అందిస్తే కార్యక్రమం విజయవంతం అవుతుంది అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ విద్యలత,



స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వర్ రావు, ఎంపీడీఓ విజయ్ కుమార్, ఎంపీఓ విమల, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అనుముల హేమలత, కస్తూరిభాయ్ ప్రిన్సిపాల్ పల్లె అనిత దేవి, పంచాయరాజ్ ఇంజనీర్ శిరీష ఏఈ ఉమామహేష్ , గ్రామ కార్యదర్శి తిరుపతి, వివిధ పాఠశాల ల విద్యార్థులు, పంచాయత్ సిబ్బంది, అంగన్వాడి టీచర్ లు, విద్యార్థి విద్యార్థినిలు వివిద పార్టీ ల నాయకులు ప్రజలు పాల్గొనగా పంచాయరాజ్ డిప్యూటీ ఇంజనీర్ శిరీష, ఏఈ ఉమామహేష్ క్షేత్ర స్థాయి లో పర్యటించి సమస్య లు అడిగి తెలుసుకున్నారు.

# ప్రతి ఇంట ప్రతి వీధి పరిసరాలు పరిశుభ్రత పాటించాలి.. కౌన్సిలర్ భగత్

జనసముద్రం జిల్లా ప్రతినిధి:-భువనగిరి పట్టణనంలోనీ 7వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాపనగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా స్థానిక కౌన్సిలర్ దిడ్డికాడ భగత్ ఆధ్వర్యంలో వార్డు పర్యటన చేసి వార్డులోని చెత్తాచెదారం, మురికి నీళ్లను నిలువ ఉన్న వాటిని పరిశుభ్రపరచి, మరియు పిచ్చి మొక్కలను తొలగించడం మురికి కాల్వలలో స్ప్రే చేయించ బ్లీచింగ్ పౌడర్ ను చల్లించి సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని టీచర్లు ఆయాలు ఆశ వర్కర్లతో ర్యాలీని నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా కౌన్సిలర్ భగత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్షాకాలంలో ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా స్వచ్ఛ ధనం పచ్చదనం అనే కార్యక్రమం ద్వారా మున్సిపల్ అధికారులను ప్రజాప్రతినిధులను వార్డు పర్యటన చేపట్టి వార్డులోని మహిళా సంఘాలతో యూత్ సభ్యులతో సమావేశాలు నిర్వహించడం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను తెలుసుకొని వెంటనే పరిసరాలను పరిశుభ్రపరచడం ఇండ్లలో నీళ్లను నిల్వ ఉంచడం వల్ల క్రిమి కీటకాలు ఆ నీళ్లల్లో సంచరించి మనం తినే ఆహారంలో క్రిమి కీటకాలు ఆడడంతో అనారోగ్యాలతో పాలవుతున్నాం అందుకనే వెంటనే నీళ్లను నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలి బ్లీచింగ్ పౌడర్ చల్లుకోవాలి ముఖ్యంగా ఇంటి ముందట పిచ్చి మొక్కలను పెరగకుండా ఎప్పటికప్పుడు తొలగించుకోవాలి, చెత్తాచెదారాన్ని మున్సిపల్ చెత్త ఆటో వచ్చినప్పుడు తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చెత్త ఆటోలో వేయాలని వార్డులోని పురాతనమైన భవనాలు ఉండడం వల్ల వర్షాలు




కురవడంతో అట్టి భవనాలు కూలి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఈ కార్యక్రమంలో వెంటనే అట్టి భవనాలను గుర్తించి తొలగిస్తామని ముఖ్యంగా మురికి కాలువలలో చెత్తాచెదారం వేయకూడదు ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలు తగ్గించాలి కాటన్ సంచులను వాడాలి ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆశ వర్కులు అంగన్వాడి టీచర్లు వార్డు నాయకులు నరాల రమేష్ శీను కుమార్ కుక్కదూవు శీను తదితరులు పాల్గొనడం జరిగింది.

# మధ్యం మత్తులో యువత.సీసా, సిగరెట్ లతో యువత జల్సాలు.



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 5 ఆగస్టు దేశంలో నేటి యువత మధ్యం, డ్రగ్స్, సిగరెట్లకు బానిసై తమ ఉజ్వల భవిష్యత్తును కోల్పోతున్నారని ప్రముఖ డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. విచ్చలవిడిగా సిగరెట్లు తాగడంతో పక్కవారు కూడా రోగాల బారిన పడుతున్నారు. ఇలాంటి చెడు వ్యసనాలతో లంగ్ క్యాన్సర్స్,బి.పి,డెంగ్యూ, గుండెపోటులతో అతి చిన్న వయసులోనే మరణిస్తున్నారు. తద్వారా కుటుంబంలో విషాద ఛాయలు నెలకొంటున్నాయి. తల్లిదండ్రుల మాటలను పెడ చెవిన పెట్టి దురలవాట్లకు బానిసగా వ్యవహరిస్తున్నారు. చేజేతులా వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని డాక్టర్లు, మనోవిజ్ఞాన శాస్త్ర నిపుణులు, మేధావి వర్గాలు,సామాజిక కార్యకర్తలు యువతకు సూచనలు చేస్తున్నాయి. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి ఆరోగ్యం అలవాట్లు పై శ్రద్ధ వహించడానికి ప్రయత్నాలు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. యోగాలు, ఎర్లీ మార్నింగ్ వాకింగ్, పుష్టికరమైన ఆహారము తీసికొని మంచి క్రమశిక్షణతో ఉండి ఆదర్శంగా నిలిచి ఉజ్జల భవిష్యత్తును పునర్నిర్మించుకోవాలని కోరుతున్నారు. చిన్నప్పటినుండే తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచిస్తున్నారు. గ్రామాలలో ఎక్కువ మొత్తంలో మద్యానికి బానిసై ఆ మత్తు నుండి కోలుకోవట్లేదు. ఊరి చివరలో నలుగురు యువకులు కలిసి మద్యం సీసా, సిగరెట్



సేవిస్తూ.. కనబడడం గమనార్హం. ఈ విషయం పై డాక్టర్లు, తల్లిదండ్రుల సమక్షమున యువతకు కౌన్సిలింగ్ నిర్వహిస్తేనే వారి భవిష్యత్తు పెడదారిన పడకుండా కొంతమేరకు మార్పులు కనబడే అవకాశాలు మెండుగా ఉంటాయని డాక్టర్లు, మనోవిజ్ఞాన విశ్లేషకులు తల్లి తండ్రులకు హితవు పలికారు.

# చౌటుప్పల అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

జన సముద్రం జిల్లా ప్రతినిధి: మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్వచ్ఛధనం - పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మొక్క లు నాటిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనంతరం పార్టీ క్యాంప్ కార్యాల యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. వలిగొండ రొడ్డును నాలుగు వరుసల రోడ్డు నిర్మాణంకు సుమారు పదికోట్ల రూపాయల నిధులతో శంకుస్థాపన చేయడం జరిగినది.10,వ వార్డులో కేంద్ర ప్రభుత్వ అమృత్ 2.0 నిధుల నుండి మంచినీరు వ్యవస్థను మెరుగు పరచడానికి ట్యాంకులు మరియు పైపుల నిర్మాణాల కోసం సుమారు 21 కోట్ల రూపాయల నిధులతో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్న పలు శాఖల అధికారులుఅనంతరం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ కు అతి చేరువులో ఉన్న చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధితోపాటు అన్ని రకాల మౌలిక వస్తువులు కల్పించి అభివృద్ధి చేస్తాము అని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా ఉన్నా కానీ ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని మరియు సంక్షేమ పథకాలను అమలుపరుస్తుంది అని తెలిపారుఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర నాయక్, డి ఈ మనోరమ, ఏయి వెన్నల్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,నాయకులు మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, మాజీ



జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ , మండల, టౌన్ అధ్యక్షులు, పాలకవర్గం సభ్యులు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు అనధికారులు పాల్గొన్నారు.




# కొత్తపల్లి గ్రామంలో స్వచ్ఛదనం- పచ్చదనం

ఆగస్టు 05 2024 జన సముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి//హుజూరాబాద్//

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోనీ కొత్తపల్లి 19 వార్డులో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని దేశిని స్వప్నకోటి వైస్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సోమవారం రోజు నుండి ఐదు రోజుల వరకు స్వచ్ఛదనం పచ్చదనం అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుంది. సోమవారం రోజు రోడ్లు శుభ్రపరచుట, దోమల నివారణ కోసం ఆయిల్ బాల్స్ నీళ్లు నిలున్నకాడ వేయడం,అంగన్వాడి సెంటర్ ను సందర్శించడం, ప్లాస్టిక్ వాడకానికి వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించడం ,వ్యక్తిగత పరిశుభ్రత సీజన్ వ్యాధులు రాకుండా ఉండడం కోసం, అవగాహన కల్పించడం పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ శ్రీకాంత్ 19 వ వార్డు ఆర్పీలు జేరిపోతుల సృజన , యం డి భాను ,అంగన్వాడి టీచర్ రమ, ఏఎన్ఎంలు ,ఆశా వర్కర్లు, మున్సిపల్ జవాన్ కిరణ్, మున్సిపల్ సిబ్బంది వాడ ప్రజలు పాల్గొన్నారు




# సీఐని సన్మానించిన హుజూరాబాద్ సిటిజన్ ఫోరం సభ్యులు

ఆగస్టు 05 2024జన సముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి//హుజూరాబాద్// సోమవారం రోజున బదిలీపై వచ్చిన హుజురాబాద్ పట్టణ సీఐ గుర్రం తిరుమల్ గౌడ్ గారిని స్థానిక హుజురాబాద్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగిందిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పట్ల శ్రద్ధ వహించి నియమ నిబంధన అనుసారం చట్టాన్ని వినియోగించి తమ విధులను నిర్వర్తిస్తూ అన్ని సామాజిక వర్గాలకు తగు న్యాయం చేకూరుస్తూ ప్రజల యొక్క ఆధార అభిమానులను చూరగొనలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు కార్యక్రమంలో సొల్లు బాబు, చందుపట్ల జనార్ధన్, సంధ్యల వెంకన్న, చింత సారయ్య ,పోచంపల్లి శ్రీనివాస్ ,వేముల కరుణాకర్ ,తదితరులు పాల్గొన్నారు




# పెన్షన్ తీసుకుంటూ రోడ్డుపై వాహనం నడుపుతున్న కళ్ళు కనపడని వ్యక్తి,

ఆగస్టు 05, ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) జన్నారం:-మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండల పట్టణ ప్రాంతంలో కల్లు కడపనని వ్యక్తి పెన్షన్ తీసుకుంటూ రోడ్డుపై వాహనం నడుపుతున్నారు. ప్రభుత్వం నుండి ఉచితంగా డబ్బులు తీసుకుంటూ రోడ్డుపై వాహనం నడపడం వలన ఎదుటి వాహనం డికొన్నట్లయితే ప్రమాదం జరిగి కళ్ళు మరింత కనబడక ప్రమాదానికి గురై అవకాశం ఉంటుంది. సొంత వాహనం కాకపోయినా కళ్ళు కడబడని వ్యక్తి ఇతరుల వాహనం నడపడం వలన ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారి కుటుంబ సభ్యులు అనుకుంటున్నారు. కళ్ళు కనబడని వ్యక్తి రోడ్డుపై వాహనం నడపడం వలన ప్రమాదం జరిగి రోడ్డుపై ఇతరుల వాహనానికి ఢీకొంటుందో అని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా జన్నారం పోలీసులు కళ్ళు కనబడని వ్యక్తులు వాహనం నడిపినట్లు అయితే వారికి వాహనం ఇచ్చిన వ్యక్తిని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# వన మహోత్సవంలో స్వచ్ఛదనం పచ్చదనం మొక్కలు నాటాలి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

జనసముద్రం జిల్లా ప్రతినిధి: సోమవారం ఉదయం యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పర్యటించారు.మొదటగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా యాదగిరిగుట్ట పట్టణంలోని ఓ వెంచర్లోని మున్సిపల్ 10% భూమిలో మొక్కలు నాటారు.స్వామివారి పాదాల వద్ద విద్యార్థులతో కలిసి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం యాదగిరిపల్లి హయగ్రీవ స్వామి వారి ఆలయ ప్రాంతంలోని ఓ వెంచర్ 10%భూమిలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈతమొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు,ఎక్సైజ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# పచ్చదనం స్వచ్ఛతనం మొక్కలు నాటాలి పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన

జన సముద్రం జిల్లా ప్రతినిధి:-స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమము తదుపరి స్థానిక 13వ వార్డు ప్రగతి నగర్ యందు శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా చైర్ పర్సన్ పోతంశెట్టి వేంకటేశ్వర్లు అధ్యక్షతన మరియు శ్రీయుత జిల్లా కలెక్టరు శ్రీ హనుమంత్ కె. జెండేగ ఐఏఎసస్ అదనపు కలెక్టర్ శ్రీ కె. గంగాధర్ వైస్ చైర్ పర్సన్ మాయ దశరథ మునిసిపల్ కమిషనర్ శ్రీ పి. రామాంజుల రెడీ గమరియు స్థానిక వార్డు సభ్యులు జనగాం కవిత పాల్గొని అమృత్ 2.0 పథకం కింద రూ.21.80 కోట్ల నిధులతో చేపడుతున్న ఈ ఎల్ ఎస్ ఆర్ట్యాంకుల నిర్మాణమునకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏట్టి ట్యాంకులు స్థానిక తొమ్మిదో వాడు మూడోవాడు నాలుగో వార్డ్ లయందు కూడా చేపట్టడం జరుగుతుందని ఇట్టి ట్యాంకులు నిర్మాణమైన ఎడల భువనగిరి పట్టణ ప్రజల యొక్క నీటి దాహార్తిని పూర్తిస్థాయిలో తీర్చగలుగుతామని ఎవరికీ ఎటువంటి ఇబ్బంది ఉండదు అని తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వార్డు సభ్యులు, కోప్షన్ సభ్యులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , నాయకులు, అధికారులు, సిబ్బంది, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు .



# శివాలయములో శ్రావణమాసం పూజలు ప్రారంభం

ఎల్కతుర్తి ఆగస్టు 5 జన సముద్రం న్యూస్

ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో శ్రీ పశుపతినాథ స్వామి దేవస్థానంలో శ్రావణమాసం మొదటి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఉదయం 6 గంటల నుండి గణపతి పూజ స్వామివారికి పంచామృత సహిత రుద్రాభిషేకలు ప్రత్యేక గోత్ర నామార్చన కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాద వితరణ చేసామని ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ శ్రావణమాసం మొత్తం పూజలు అభిషేకాలతో పవిత్ర హృదయముతో పూజా కార్యక్రమాలు చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావనారుషి, సభ్యులు రామారావు, అనంతరాములు, రాందేవ్, కపివర్ధన్, ఠాగూర్, విజయశ్రీ, రమాదేవి ,శ్రీదేవి ,అర్చన భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో “ స్వచ్ఛదనం - పచ్చదనం” అందరి సామాజిక బాధ్యత

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 5 గ్రామాల్లో స్వచ్ఛదనం – పచ్చదనం” అందరి సామాజిక బాధ్యతన్నారు, జిల్లా కలెక్టర్ సోమవారం కురవి మండలం నేరేడ గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం (ఐదు రోజుల) కార్యక్రమంలో భాగంగా ఆయన స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ ఐదు రోజుల స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో పూర్తిగా విజయవంతం చేయడానికి మండలానికి ప్రత్యేక అధికారి చొప్పున నియమించి, గ్రామస్థాయిలో గ్రామ కార్యదర్శి విద్య వైద్య సంబంధిత శాఖల సిబ్బంది బృందాలుగా ఏర్పడి ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా ఈ కార్యక్రమాన్ని ఒక మహా ఉద్యమంగా తీసుకొని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు, గ్రామాలలో పచ్చదనం ప్రకృతి ధనం, ప్లాస్టిక్ వాడకు ప్రాణాలు తీయకు, ప్లాస్టిక్ కవర్ వద్దు కాటన్ సంచి ముద్దు, రోడ్లపై చెత్త వేయకు పర్యావరణన్ని పాడు చేయకు, అనే స్లొగన్స్ తో పిల్లల్లో అవగాహన కల్పించడం ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు ,గ్రామాలను ఆరోగ్యవంతంగా ఉంచేందుకు ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి వారి యొక్క స్థితిగతులను తెలుసుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు అవగాహన జాగ్రత్తలు తెలియజేయాలన్నారు,గ్రామాలలో గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా బలవర్ధకమైన న్యూట్రీషియన్ ఫుడ్ అందించేందుకు పక్కా చర్యలు తీసుకుంటున్నామని, శ్యామ్, మ్యామ్, నార్మల్ గా తీసుకువచ్చేందుకు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంగన్వాడీ కార్యకర్తలకు ఆయన సూచించారు, ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా మరింత ఆరోగ్యంగా గ్రామాలు ఉంటాయని గ్రామాల్లో అంతర్గత పరిశుభ్రత ద్వారా సీజనల్ వ్యాధులు అరికట్ట వచ్చాని, దోమలు అధికంగా నివసించే నీటి నిలువలు ఉండే ప్రదేశాలను శుభ్రంగా చేసుకోవాలని, ప్లాస్టిక్ డ్రమ్స్, టైర్లు, చిన్నచిన్న నీటి గుంతలు లేకుండా జాగ్రత్త వహించాలని అన్నారు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని, క్రమం తప్పకుండా సైడ్ కాలువలు పరిశుభ్రం చేయించాలని, వాటర్ లీకేజ్ ఉంటే సరి చేయాలని,



బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకుల క్లీనింగ్ షెడ్యూల్ ప్రకారం చేయించాలని, ఆయన ఆదేశించారు, అనంతరం గ్రామంలోని సెగ్రీగేషన్ షెడ్, ను తనిఖీ చేసి తడిచెత్త పొడి చెత్త వేరుచేసి సెగ్రీగేషన్ చేయాలన్నారు,తెలంగాణ మోడల్ స్కూల్,ను ఆకస్మికంగా తనిఖీ చేసి క్లాస్ రూమ్స్, కిచెన్, డైనింగ్ హాల్ ను పరిశీలించి పిల్లలతో మాట్లాడారు, పిల్లలకు రుచికరమైన భోజనాలు అందించి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు, గ్రామీణ వైద్యశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసి గ్రామ పరిధిలో అందిస్తున్న వైద్య సేవల గురించి రికార్డులను పరిశీలించారు ఏమైనా విష జ్వరాలు వచ్చాయా వైద్య చికిత్సలు అందించారా అనే వివరాలను స్థానిక వైద్యాధికారిని డాక్టర్ ఝాన్సీ ని అడిగి తెలుసుకున్నారు ప్రజలకు ఆరోగ్య సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు,స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించి ఆరోగ్యవంతమైన గ్రామాలను తీర్చిదిద్దుటకు పక్కా ప్రణాళిక యాక్షన్ ప్లాన్ తో ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నరసింహ స్వామి, తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీడీవో వీరబాబు, పంచాయతీ సెక్రెటరీ యుగేందర్, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించిన స్పెషల్ ఫీసర్ ఇస్లావత్ లచ్చిరాం నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 5 మహబూబాబాద్ జిల్లా కొరవి మండలం కందికొండ గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్పెషల్ ఆఫీసర్ ఇస్లావత్ లచ్చిరాం నాయక్ మాట్లాడుతూ ప్రజలందరూ వారి వారి ఇండ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటిని నిలువ లేకుండా చూడాలని అలాగే ప్రతి ఒక్కరు వారి బాధ్యతగా చెట్ల పెంపకం చేయాలని కోరారు అప్పుడే ప్రజలకు అనారోగ్య సమస్యల బారిన పడకుండా ఉండవచ్చు అన్నారు. అలాగే గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతిరోజు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామాన్ని శుభ్రం చేస్తున్నారని ట్రాక్టర్ తిరుగుతున్నప్పుడు మీ బాధ్యతగా చెత్తను ట్రాక్టర్ లో వెయ్యాలని గ్రామస్తుల సహకారంతోనే పరిశుభ్రత పాటించగలమని ఆయన కోరారు అనంతరం స్పెషల్ ఆఫీసర్ గ్రామంలో తిరుగుతూ సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని కార్యదర్శికి తెలిపారు తర్వాత గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఇస్లావత్ లచ్చిరాం నాయక్ , పంచాయతీ కార్యదర్శి నరేష్ కుమార్ ,హెచ్ఎం




రామకృష్ణ ,ఎఫ్ ఎ నాగేంద్ర చారి, అంగన్వాడి కార్యకర్తలు స్రవంతి ,దివ్య, సి ఎ రమాదేవి, సంధ్యారాణి, డ్వాక్రా అధ్యక్షురాలు బయ్య స్వాతి, గ్రామపంచాయతీ సిబ్బంది బి శ్రీను ,తోట ప్రశాంత్, కొర్ని శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ బి రైతు పొలం బాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మె

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 5 మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన రైతు పొలం బాట కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ వారు కేసముద్రం మండల కేంద్రంలోనీ రంగాపురం గ్రామంలో నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ రైతు పొలంబాట కార్యక్రమాన్ని ప్రారంభించారుఅనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రైతులకు తగు సూచనలను వివరించారు వానకాలం ప్రారంభమైందంటే వర్షాలు, ఈదురు గాలులకు ఎక్కువగా విద్యుత్ తీగలు పడిపోతుంటాయి. విద్యుత్ సరఫరా అవుతున్న విషయం తెలియక తీగలను, స్తంభాలను పట్టుకొని రైతులతో పాటు మూగ జీవాలు సైతం. ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు అనేకం. పలు సందర్భాల్లో కిందికి వేలాడుతున్న తీగలు కూడా ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులను క్షేత్రస్థాయిలో సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామన్నరు అక్కడక్కడా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి కాబట్టి రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు కరెంటు విషయంలో ఏ సమస్యలు తలెత్తిన తగు డిఈ గారికి %ఖువ% వారికి లేదా నా దృష్టి తీసుకెళ్లాలన్నారు రైతుల విషయంలో విద్యుత్ అధికారులు




ఎలాంటి ఆలస్యం వహించిన వారు చేసిన ఫోన్లకు స్పందించకపోయినా ఉపేక్షించేది ఉండబోదని అధికారులకు గట్టిగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల అధ్యక్షులు డిసిసి ఉపాధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు మాజీ జడ్పిటిసిలు మరియు యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛధనం - పచ్చధనం కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ జిల్లా పోలీస్ అధికారులు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 5 రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం నేడు మహబూబాద్ జిల్లా అన్ని మండలాలలో ఘనంగా నిర్వహించారు..మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాలమేరకు మహబూబాబాద్ జిల్లా అన్ని మండలాలలో ర్యాలీలు నిర్వహించి,మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ తరపున పోలీస్ అధికారులు కూడా తమవంతు పాలుపంచుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.





## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పర్యటించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎమ్మెల్సీ మల్లన్న

జనసముద్రం జిల్లా ప్రతినిధీబీ సోమవారం ఉదయం తుర్కపల్లి మండలం మాధపురం గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పర్యటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మాధాపురం గ్రామంలో మొక్కలు నాటారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థులతో ముచ్చటించారు, వల్ల సమస్యలను తెలుసుకున్నారు. స్కూల్ కి ప్రహరీ గోడ నిర్మాణం కోసం కొబ్బరి కాయ కొట్టి.. రేపు ప్రహరీ గోడ నిర్మిస్తామని ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే మాటిచ్చారు. అనంతరం తుర్కపల్లి ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. మాదపురం గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఆ తరువాత గంధమల్ల చెరువు కట్టను సందర్శించారు.. అనంతరం తుర్కపల్లి ఎంపీడీవో ఆఫీసులో జిల్లా, మండల అధికారులతో సమీక్షా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ లెక్చరర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులుగా ఎండి యాకుబ్ బాబా

యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.05,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని శ్రీ సాయి కృప డిగ్రీ మరియు పేజీ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు కత్తి వెంకటస్వామి హాజరై మాట్లాడుతూ ప్రైవేటు కళాశాలల సమస్యలను ప్రభుత్వం దృష్టికి వెళ్లేందుకు తమ వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ లెక్చరర్స్ ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా మహమ్మద్ యాకూబ్ బాబా కు రాష్ట్ర అధ్యక్షులు కత్తి వెంకటస్వామి నియామక పత్రాన్ని అందజేసి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన యాకూబ్ బాబా మాట్లాడుతూ జిల్లాలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం బలోపేతం చేస్తానని,జిల్లాలో లెక్చరర్స్ సమస్యలను రాష్ట్ర కమిటీ తెలిపి,పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లాలోని లెక్చరర్స్ అందరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ లెక్చరర్ ఫోరం అసోసియేట్ ప్రెసిడెంట్ కొడిమాల కృష్ణ,తెలంగాణ లెక్చరర్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి కర్తాల శ్రీనివాస్,శ్రీ సాయి కృప డిగ్రీ మరియు పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్,తెలంగాణ ప్రైవేట్ కళాశాలల మేనేజ్మెంట్ జాయింట్ సెక్రెటరీ సింగబోయిన మల్లేశం,వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె శ్రవణ్ రెడ్డి,కృషి ఐటిఐ ప్రిన్సిపాల్ నామోజు రమేష్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## తలమడుగు అఖండ జ్యోతి కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే

ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) ఆగస్ట్ 5 తలమడుగు పరమహంస సచ్చిదానంద సద్గురు శ్రీ శబరి మాతాజీ దీవెనలతో ఆర్లీలో 24 సంవత్సరాల తర్వాత సోమవారం రోజున అఖండ జ్యోతి కార్యక్రమాన్ని గ్రామస్తులు నెల రోజులపాటు పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న బూత్ ఎమ్మెల్యే అనిల్ యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా పల్లకి యాత్రలో వారు పాల్గొన్నారు



## విశ్వకర్మ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేసిన జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ ఉపేంద్ర చారి.

జనసముద్రం జిల్లా ప్రతినిధి:-తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విశ్వకర్మలు ఆర్థికంగా వెనుకబడుతున్నారని మార్వాడి వ్యవస్థ రావడంతో విశ్వకర్మలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని విశ్వకర్మల ఉనికి కోల్పోయే విధంగా గత ప్రభుత్వం పాలకులు చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రోజు రవీంద్ర చారి ప్రతాప్ చారి సత్యనారాయణ చారి చక్రపాణి చారి నాగార్జున చారి, మల్లేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఆహారం పెట్టక అవస్థలు పడుతున్న విద్యార్థులు.

**నీళ్లు లేక ఏకలవ్య స్కూల్ విద్యార్థులు వారం రోజుల నుండి అవస్థలు.**

**ఏకలవ్య స్కూల్ నీటి సమస్యపై స్పందించిన ఎంపీ బలరాం నాయక్.**

**స్థానిక నాయకులను పంపించి విషయం తెలుసుకొని తక్షణమే సాల్వ్ చేయాలని స్కూల్ ప్రిన్సిపాల్ ని కోరిన ఎంపీ బలరాం నాయక్.**

**సంబంధిత అధికారులుకు ప్రిన్సిపాల్ కి ఏఈ డిఈ కి ఫోన్ చేసి విషయం తెలుసుకున్న ఎంపీ.**



జన సముద్రం న్యూస్ ఆగస్టు 5 మహ బూబాబాద్ జిల్లా బయ్యారం మండలం నామల పాడు గ్రామంలో ఏకలవ్య స్కూల్లో గత వారం రోజుల నుండి విద్యార్థులు నీటి సమస్యతో బాధపడుతున్నారు అలాగే నాణ్యమైన ఆహారం లేక పిల్లలు చాలా అవస్థలు ఎదుర్కొంటున్నారు గత వారం రోజుల నుండి పత్రికల్లో వచ్చిన కథనాల ప్రకారం స్పందించిన ఎంపీ బలరాం నాయక్ స్థానిక నాయకులను ఏకలవ్య స్కూల్ కి పంపించి విషయం తెలుసుకొని వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు ఫోన్ కాల్ ద్వారా స్కూల్లో ఏం జరిగిందని వివరాలు అడిగి నీళ్లు ఎందుకు ప్రాబ్లం ఏర్పడినాయి అని తెలుసుకొని దానికి సంబంధించిన ఎస్టిమేట్ వేయించి నాకు పంపించండని దానికి అయ్యే ఖర్చు వెంటనే పంపిస్తానని మాట ఇచ్చారు విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదని డిమాండ్ చేశారు సంబంధిత ఏఈ డిఈకి ఫోన్ చేసి మాట్లాడారు ఇప్పటినుంచి నామలపాడు ఏకలవ్య స్కూల్లో నీటి సమస్య ఉండకూడదని స్థానిక నాయకులతో స్కూల్ ప్రిన్సిపాల్ కి తెలియపరిచారు ఈ కార్యక్రమంలో సీతారాం రెడ్డి గంగావతి గోపాల్ ఏ ఈ డి ఈ ఏకలవ్య స్కూల్ ప్రిన్సిపల్ స్కూల్ స్టాఫ్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



## జిల్లాలోని చిల్డ్రన్ హోమ్స్ ని తనిఖీ చేసిన జిల్లా తనిఖీ కమిటీ

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూలై.05

మహబూబాబాద్ జిల్లాలో బాల బాలికల రక్షణ మరియు సంరక్షణ కోసం ఉన్న చిల్డ్రన్ హోమ్స్ ని జిల్లా తనిఖీ కమిటీ వారు తనిఖీ చేశారు. జె జె యాక్ట్ 2022 క్రింద జిల్లాలో నడుస్తున్న బంజారా సేవా సమితి, ఆశా భవన్ మరియు బాలసదనం (బాలికల) హోమ్స్ ను జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో , జిల్లా సంక్షేమ అధికారిణి వరలక్ష్మి, జిల్లా సంక్షేమ సమితి చైర్ పర్సన్ నాగవాణి , బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ లక్ష్మీ, ఇంచార్జ్ జిల్లా బాలల పరిరక్షణ విభాగం వీరన్న తనిఖీ చేసి బాలబాలికలకు అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు ఇట్టి తనిఖీలో చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్స్ ఉన్నారు.



## తొర్రూర్ మండల విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం ఎన్నిక

తొర్రూర్ డివిజన్ జన సముద్రం న్యూస్ ఆగస్టు - 05

తొర్రూరు మండలంలోని విశ్వబ్రాహ్మణ పురోహిత అర్చక ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది సోమవారం రోజున మండలంలోని స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం ప్రాంగణంలో.విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం మండల ఎన్నికలు జిల్లా సంఘం ఆధ్వర్యంలో బ్రహ్మ శ్రీ ఇటికేల విశ్వప్రకాశా చార్యులు గారి సభాధ్యక్షతన జరిగినాయి. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి జిల్లా అధ్యక్షులు దూది కట్ల ప్రకాశా చార్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి గుండోజు వాసుదేవాచార్యులు, మండల అధ్యక్షులుగా బ్రహ్మశ్రీ రామగిరి విక్రమ్ శర్మ గారిని, ప్రధాన కార్యదర్శిగా బ్రహ్మశ్రీ రాగి ఈశ్వర ప్రసాద్ శర్మ గారిని,కోశాధికారిగా బ్రహ్మశ్రీ ఇటికేల రాజేంద్రప్రసాద్ శర్మ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి మార్గదర్శకులు పురోహితులు కావున మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత మన పైన ఎంతైనా ఉందని, సంఘ అభివృద్ధికి అందరూ తోడ్పడాల్సిందిగా సూచించారు.నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ వారు తమ ఎన్నికకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో,కాసోజు బ్రహ్మ చార్యులు,పబ్బోజు ప్రవీణ్ శర్మ, దాస రోజు రామాచార్యులు, యెదులాపురం సోమేంద్రా చార్యులు,ఆలయ అర్చకులు రాగి భాస్కరాచార్యులు, ఆలయ చైర్మన్ కల్లూరు నాగేంద్రాచార్యులు పలువురు వాస్తు -జ్యోతిష పురోహితులు పాల్గొన్నారు.



## గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలి

### -కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడవత్ రాజేందర్ నాయక్

యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.05,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని జంపల్లి గ్రామంలో గ్రామ ప్రజలు జంపల్లి గ్రామంలో ఉన్నటువంటి తాగునీరు మరియు ఇతర సమస్యల పైన జంపల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్ మరియు పంచాయతీ సెక్రెటరీకి గ్రామంలో ఉన్నటువంటి సమస్యల గురించి వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ బీబీనగర్ మండల అధ్యక్షులు మూడవత్ రాజేందర్ నాయక్ జంపల్లి గ్రామ వాసి మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు వెంటనే పరిష్కరించాలని పెన్షన్లు తాగునీరు రోడ్లు వీధిలైట్లు ఆరోగ్యం ఇతర విషయాల పైన గ్రామపంచాయతీ పాలన మండలి పట్టించుకోవాలని ప్రజలు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జంపల్లి గ్రామ ప్రజలు మూడవత్ వెంకట్ నాయక్,సూర్య నాయక్,చెవగోని వెంకటేష్,ఎండి.ఆష్షన్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.సానుకూలంగా స్పందించిన అధికారులు వెంటనే గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం తప్పకుండా కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది.



## మిర్యాలగూడ ప్రకృతి ప్రేమికుడికి ప్రకృతి సేవా రాష్ట్ర అవార్డు..

జనసముద్రం న్యూస్, మిర్యాలగూడ, ఆగస్ట్ 5: మహబూబాబాద్ లో జరిగిన పర్యావరణ ప్రేమికుల రాష్ట్ర సదస్సులో మిర్యాలగూడ కు చెందిన అవిరెండ్ల సందీప్ కుమార్ కు ప్రకృతి సేవా రాష్ట్ర పురస్కారం అవార్డును ప్రజా హృదయం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు దైదవెంకన్న అవార్డు ను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అవిరెండ్ల సందీప్ కుమార్ మాట్లాడుతూ.. లక్ష విత్తనాలు సేకరించి, చల్లడం మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణ కృషి చేస్తున్నందున అవార్డును ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేసి మిత్రుల సహకారం వలన అవార్డు వచ్చింది వారికే అంకితం అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నెని వెంకన్న, దట్ల వెంకటేశ్వర్లు,రావుట్ల జనార్ధన్, మొక్కల వెంకన్న, ఉపాధ్యాయులు సూర్య గౌడ్ , రహీమ్, ప్రకృతి మిర్యాలగూడ డా.బి ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దైదశ్రీనివాస్ తదితరులు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన జిల్లా ప్రకృతి ప్రేమికులు పాల్గొన్నారు.



## జెడ్పి పాఠశాల విద్యార్థినులచే పచ్చదనం పరిశుభ్రత కాపాడాలంటూ భారీ ర్యాలీ - జన్నారం

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ ఆగస్టు 5

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కేంద్రంలోని అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థి నులు భారీ ర్యాలీ నిర్వహించారు స్వచ్ఛత పరిశుభ్రత కాపాడాలంటూ ప్లాస్టిక్ కవర్ల వినియోగాలను తగ్గించాలి అంటూ నినాదాలు చేస్తూ జన్నారం పట్టణంలోని బాలికల జెడ్పి పాఠశాల నుంచి ప్రధాన రహదారి మీదుగా బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కిషన్ ,ఎంపీడీవో శశికళ పలు శాఖల అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు ,విద్యార్థినులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన



మునగాల ప్రతినిధి ఆగస్టు 5 (జన సముద్రం న్యూస్) ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకులిమునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ మండల కేంద్రంలోని ప్రజ్ఞ హైస్కూల్ లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందం తో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వి నియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, లి ఏటీఎంలి కార్డ్ వివరాలు, లి ఓటిపిలి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. లిసామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమం నందు ప్రజ్ఞ హైస్కూల్ కరస్పాండెంట్ కృష్ణమూర్తి పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ శివ, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ,చారి, నాగర్జున మరియు విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మెరుగైన సేవలు అందించి ప్రజల ఆదరభిమానాలు పొందడం అదృష్టం

### టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి గోపాల్ రెడ్డి

కామేపల్లి జన సముద్రం ఆగస్టు 5: ప్రజాప్రతినిధులుగా గత ఐదు ఏళ్లుగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించి వారి ఆదరాభిమానాలు పొందటం అదృష్టంగా భావించాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం కామేపల్లి రైతు వేదికలో జరిగిన ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీల వీడ్కోలు ఆత్మీయ సన్మాన సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అందరికీ ప్రజా సేవ చేసే అవకాశం దక్కదని అందులో కొందరికే అవకాశం వస్తుందని దాన్ని సద్వినియోగం చేసుకున్న వారు నిరంతరం ప్రజల్లో ఉంటారని వెల్లడించారు. ఇప్పటివరకు ప్రజాప్రతినిధులుగా కొనసాగిన వారు తమ మండలంలో గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని న కోరారు. నిరంతరం ప్రేయసివలో ప్రజాసేవలో కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం అభివృద్ధి కోసం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుందని అలాంటి ప్రభుత్వానికి రాజకీయాలకు అతీతంగా ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు అండగా నిలవాలని విజ్ఞప్తి



చేశారు. అనంతరం గోపాల్ రెడ్డితో పాటు ప్రజా ప్రతినిధులకు అధికారులు, ప్రజలు శాలవాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోతు సునీత రామదాస్, జడ్పిటిసి సభ్యులు భానోత్ వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మండల స్పెషల్ ఆఫీసర్ రవి బాబు, ఎంపీడీవో రవీందర్, తహసిల్దార్ సుధాకర్, అగ్రికల్చర్ ఏవో తారా దేవి, వెలుగు ఏపిఎం కట్టా సురేంద్రబాబు, ఏపీవో శ్రీరాణీ, పలువురు ఎంపీటీ సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొలువుల కలలు సాకారం చేయాలి.

### నిరుద్యోగుల ఆవేదనలు అంతా ఇంతా కాదు.

జనసముద్రం జమ్మికుంట (టౌన్)న్యూస్ ప్రతినిధి: 5 ఆగస్టు తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి నిరుద్యోగుల కలలను సాకారం చేయాలని నిరుద్యోగులు "డిమాండ్" చేస్తున్నారు. ఇటీవలనే విడుదలైన జాబ్ క్యాలెండర్ లో పొందుపరిచిన శాఖలు-ఖాళీలు కు సంబంధించిన నోటిఫికేషన్లను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి పెద్ద ఎత్తున విజ్ఞప్తులు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ మొత్తంలో పంచాయతీ రాజ్ శాఖ, విద్యాశాఖ, రెవెన్యూ శాఖ, హోం శాఖలో ఖాళీలు ఉన్న విషయం విధితమే. ఆయా శాఖల నుండి ఖాళీల జాబితాలను తక్షణమే సేకరించి వయస్సు మినహాయింపు తో నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని తమ ఆవేదనలను వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లో, కళాశాలల్లో ఆఫీస్ సబార్డినేట్ (అటెండర్) పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికినీ భర్తీ చేయడంలో విఫలమవుతున్నారు. నిరుద్యోగులకు అనుగుణంగా వయస్సు సడలింపుతో ఆయా శాఖలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తేనే తమ జీవితాలు మెరుగుపడతాయని ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదలైన సందర్భంగా నిరుద్యోగులు ఉద్యోగాలపై ఆశలు పెట్టుకున్న విషయం తెలిసిందే. ఖాళీల వివరాలను పూర్తిస్థాయిలో సేకరించి భర్తీ చేస్తేనే బతుకులు తెల్లారుతాయని రాబోతున్నారు. ఓవైపు వయసు మీద



పడుతుంది, మరోవైపు నిరుద్యోగం వెంటాడుతుంది. ఉద్యోగమే పురుష లక్షణం అన్న నానుడితో నిరుద్యోగులు కోచింగ్ లతో పరీక్షలకు సంసిద్ధులై ఉన్నారు. తమ ఆశలను అడియాసలు చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ దిశగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి అన్ని శాఖల ఖాళీల వివరాలను పూర్తిస్థాయిలో సేకరించి నోటిఫికేషన్లు విడుదల చేసి తమ బ్రతుకులు మార్చాలని, కళలను తేట తెల్లం చేయాలని తమ గోడును ఆవేదన రూపంలో వెల్లబోసుకుంటున్నారు.



## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా!! మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 5 మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం నందు కేసముద్రం మండలానికి చెందిన 149 మంది లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను ఒక కోటి 50 లక్షల 17వేల 284 రూపాయలను అందజేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్ద మొత్తంలో ఈ యొక్క కేసముద్రం మండల కేంద్రనికి 149 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు రావడం చాలా సంతోషకరం అన్నారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు , డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు, అధికారులు,కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు...



## ప్రజావాణిని ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోండి తాహసిల్దార్ సుధాకర్

కామేపల్లి జనసముద్రం ఆగస్టు 5:ప్రజావాణి ని మండల ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సుధాకర్ కోరారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో కేవలం రెండు దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. భూ సమస్యకు సంబంధించిన సాధారణ క్రయం కు చెందిన దరఖాస్తులు ఉన్నాయి. అయితే మండలంలో పలు ప్రజా సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్న రెవెన్యూ అధికారుల అవగాహన లోపం వల్ల గ్రామాల్లో ప్రజలకు ప్రజావాణి జరుగుతుందన్న విషయం తెలియకపోవడంతో చాలామంది ప్రజలు, రైతులు ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు. అధికారులు రెవెన్యూ అధికారులు కేవలం తూతు మంత్రంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## హలో బిసి చలో ఢిల్లీ

- ఢిల్లీకి బయలుదేరిన కోదాడ బీసీ యువజన నాయకులు
- పార్లమెంటు ముట్టడి జంతర్ మంతర్ మహా ధర్నా ని విజయవంతం చేయగలరు అని కోరుతూ,
- జన గణలో కుల గణన కోసం చట్ట సభల్లో 50 శాతం రాజకీయ రిజర్వేషన్ల సాధనే లక్ష్యం...
- బీసీ యువజన సంఘ అధ్యక్షులు గడ్డం లక్ష్మి నారాయణ యాదవ్...

– మునగాల ప్రతినిధి ఆగస్టు 5 (జనసముద్రం న్యూస్)

బీసీలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు గడ్డం లక్ష్మినారాయణ యాదవ్ అన్నారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీసీలను మోసం చేస్తుంది. జనగణలో కుల గణ చేయకుండ బీసీలకు 42 శాతం రిజర్వేన్లను కల్పించకుండా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహిస్తే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు అగ్రవర్ణాల చెందినవారే ఎక్కువగా ఉన్నప్పటికీ బీసీలు కనీసం సర్పంచులు,ఎంపిటిసి, జడ్పిటిసిలు కాకూడదనే ఉద్దేశంతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కుట్రలు చేస్తుంది అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేస్తానని చెప్పి ఇప్పుడు కామారెడ్డి డిక్లరేషన్ తుంగలో తొక్కే ప్రయత్నంలో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పడుతుంది తక్షణమే కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి బీసీ ప్రజాప్రతినిధులు ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాం లేని పక్షంలో పెద్ద ఎత్తున బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణన్న నాయకత్వంలో కార్యాచరణ రూపొందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడికి బీసీలు సిద్ధంగా ఉండాలి. జన గణనలో కుల గణన జరిగిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి అనే రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమం లో బీసీ రాష్ట్ర కన్వీనర్,, వీరబోయిన లింగయ్య యాదవ్, సంద్రాల లింగయ్య, మురళి, ప్రసాద్, వినోద్,రాజేష్, జశ్వంత్, లింగస్వామి, గణేష్,రఘు, తదితరులు పాల్గొన్నారు



## యాదగిరిగుట్ట శ్రీ చైతన్య ఇంగ్లిష్ మీడియం స్కూల్లో స్నేహితుల దినోత్సవం వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగష్టు.05)జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట:-అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ చైతన్య ఇంగ్లిష్ మీడియం స్కూల్లో విద్యార్థులు ఘనంగా స్నేహితుల దినోత్సవం జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఒకరినొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టి,స్వీట్లు తినిపించుకొని వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ మిర్యాల దుర్గాప్రసాద్,ప్రిన్సి పాల్ మిర్యాల అన్నపూర్ణ మరియు ఉపాధ్యాయులు స్వప్న,వైష్ణవి, ప్రశాంతి, రాధిక, రేణుక, ఫర్జాన,సరళ,కల్యాణి,కృష్ణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## ఏడుగురాళ్ల పల్లి అంగన్వాడీ సెంటర్ నందు ఘనంగా తల్లి పాలు వారోత్సవాలు

జన సముద్రం న్యూస్ చింతూరు ఆగస్టు 05:-అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం సెక్టర్ పరిధిలో గల ఏడుగురాళ్లపల్లి గ్రామం అంగన్వాడి సెంటర్ లో తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సిడిపిఓ విజయ గౌరీ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డ పుట్టిన అరగంటలో తల్లిపాలు త్రాగించాలని సూచించారు అలాగే ముర్రుపాలు బిడ్డకు రోగ నిరోధక శక్తిని పెంచుతుందని అన్నారు. బాలింతలు అన్ని రకాల పోషకాలు కలిగి ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల బిడ్డకు సమృద్ధిగా పాలు అందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పైద.రాజు అంగన్వాడి కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు,బాలింతలు పాల్గొన్నారు.




## ప్రపంచ తల్లిపాల ఉత్సవాలు

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్ ,

ఆగస్టు 05, ఏలూరు జిల్లా, కోయ్యలగూడెం మండలం, రేపల్లెవాడ గ్రామంలో అంగన్వాడి కేంద్రం సెంటర్ లో ప్రపంచ తల్లిపాల ఉత్సవాలు జరిగాయి, ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ఏ.నయోమిరాణీ మాట్లాడుతూ తల్లిపాలతో కలిగి ప్రయోజనాల గురించి తల్లులకు వివరించారు,సరైన పోషక ఆహారం అందుతుంది, రోగ నిరోధిక , వ్యవస్థ మెరుగు అవుతుంది, సులువుగా జీర్ణం అవుతాయి, బ్రెయిన్ డెవలప్మెంట్ ఉంటుంది, ఎలర్జీలు ప్రమాదాలను తగ్గుతాయి, తల్లి పాలు ఇవ్వడం వల్ల తల్లి బరువు తగ్గుతారు, తల్లికి క్యాన్సర్ రాకుండా ఉంటుంది, తల్లిపాలు ఖర్చు లేనిది, బెస్ట్ మిల్క్ అన్నారు, అనంతరంతల్లులకు శ్రీమంతాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్యకర్తలు , కె.శ్రీలత, కె.కృష్ణవేణి తల్లులు పాల్గొన్నారు.

## కొయ్యలగూడెం ఎస్ఐగా చంద్రశేఖర్



జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్ , ఆగస్టు 05,ఏలూరు జిల్లా, కొయ్యాలగూడెం మండలంలో కొయ్యలగూడెం ఎస్.ఐ గా వర్రె.చంద్రశేఖర్ నియమితుల య్యారు. ఈ మేరకు ఆదేశాలు జారీ అయినట్లు ఆయన ఆదివారం తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు గ్రామానికి చెందిన చంద్రశేఖర్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో తాడేపల్లిగూడెం, చేబ్రోలు జీలుగుమిల్లి, నల్లజర్ల, పీఎస్ లలో విధులు నిర్వహించినట్లు పేర్కొన్నారు.




## పేద పిల్లలకు ఉచిత పుస్తకాలు,స్టేషనరీ పంపిణీ

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, ఆగస్టు 05, ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కన్నాపురం గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాల కన్నాపురం మెయిన్ వారికి 1వ , 2వ తరగతులవారికీ నోటుపుస్తకాలు, పెన్సిళ్ళు 3వ, 4వ, 5వ తరగతుల వారికి సుమారు 100 కథల పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేసియున్నారు, శ్రీ ఉమర్ అలీషా ట్రస్ట్ చీమలవారిగూడెం వారు చేశారు, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకురాలు కట్టా.లక్ష్మి,ట్రస్ట్ సభ్యులు , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడు గారు...?? ప్రతి నియోజకవర్గంలో...!! "తెలుగుదేశం గర్భగుడిలో"" వైసిపి దొంగల హల్ చల్

### వైస్సార్ సిపి పార్టీ ఎర్ర చందనం స్మగ్లర్ ని... విడిపించిన టీడీపీ పార్టీ నాయకులు

### టిడిపి గవర్నమెంట్ లో... టిడిపి కార్యకర్తలకు, అన్యాయం జరిగితే.. మాకు దిక్కెవరు "నారా లోకేష్ గారు"

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 5 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా, పుల్లంపేట, ఇంటర్ నేషనల్ ఎర్రచందనం స్మగ్లర్ కొల్లం గంగిరెడ్డి మామ, పుల్లంపేట మండలం ఎంపీపీ మరియు భూకబ్జాదారుడు,, ఎర్రచందనం స్మగ్లర్ అయిన ముద్దా వెంకట సుబ్బారెడ్డి ( బాబుల్ రెడ్డి )ది గతంలో " చాపాడు పోలీస్ స్టేషన్ " లో ఎర్రచంధనం కేషు పెండింగ్ లో ఉన్న కారణం గా గత వారం క్రితం ముద్దా బాబుల్ రెడ్డి ని అరెస్ట్ చేయాగా తెలుగుదేశం పార్టీ నాయకులు విడిపించారని వినికిడి....???తెలుగుదేశం పార్టీ లీడర్ ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి విషయం తెలియడంతో,, ముద్దా బాబుల్ రెడ్డి ని విడిపించిన టీడీపీ నాయకులు పైన రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం పైన పూర్తిగా " పోకస్ "పెట్టిన...ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు.... రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీలో.... దాదాపుగా చాలా వరకు నియోజకవర్గంలో, గర్భగుడిలో దొంగలు...!! ధ్వజస్తంభం వద్దా.. ఏ గాలికి ఆ చాప ఎత్తే కేటిగాళ్లు...!!ద్వారం వద్ద వైసిపి ఏజెంట్లు...!! క్యూ లైన్ లో మాత్రం తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వైసిపి పార్టీ వాళ్ల నుండి కేసులు పెట్టించుకున్న కుటుంబాలు.. పార్టీ కోసం జీవితాలను పణంగ పెట్టి.. ముక్కలు చేసుకున్న తెలుగుదేశం అంటే అభిమానం ఉన్న వ్యక్తులు నిలబడి ఉన్నారు,...!! మాకు న్యాయం జరిగేది ఎప్పుడూ అయ్యా.. అంటూ సీఎం చంద్రబాబు నాయుడు గారిని... మరియు నారా లోకేష్ గారిని... ఆకాశం వైపు చూస్తూ... వేడుకుంటునారు...??? అంటూ.. తెలుగుదేశం అభిమానులు, భక్తులు... బాబు గారు ఇప్పటికైనా మా మీద దయ చూపవయ్యా అంటూ అక్కడక్కడ గుసగుసలు పడుతూ చెప్పుకుంటూ ఉన్నారని, ప్రజలు, విశ్లేషకులు, తెలుగుదేశం పేరు వింటే.. ప్రాణానికి ప్రాణంగా ప్రేమించే అభిమానులు చెప్పుకొస్తున్నారు....అన్నమయ్య జిల్లా రాజంపేట ఎంపీ పరిధిలో... సంబంధించి ఏడు నియోజకవర్గాల్లోని వివరములు...!! త్వరలో అధిష్టానానికి చేరుస్తామంటున్న టిడిపి ఏజెంట్లు మరియు టిడిపి కార్యకర్తలు....!



అభిమానులు...అసలు ఏం జరుగుతుందో.. ఏమి జరగబోతుందో.. వేచి చూసి ఆనందిస్తాం.. అంటున్న వైసీపీ అభిమానులు..??





## కోడూరు.. శెట్టిగుంట సెక్టార్ ల్లో, ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 5 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా కోడూరు మండలంలోని శెట్టిగుంట సెక్టార్ లో.. మరియు కోడూరు సెక్టార్ లోని.. అంగన్వాడీ కేంద్రాలలో సిడిపిఓ మరియు సూపర్వైజర్లు ఎం గుణవతి, కే యశోద, తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగినది.. ఈ కార్యక్రమంలో గర్భవతులు బాలింతలకు మురుపాల యొక్క ప్రాముఖ్యతను గురించి తెలియజేయడం జరిగినది.. మరియు బిడ్డకు తల్లిపాలను ఇవ్వడం వలన తల్లికి బిడ్డకు కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎం గుణవతి, కే యశోద.. మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం జరిగినది




## వెంకట్ రెడ్డి పల్లి పంచాయతీలో.. ప్రపంచ తల్లిపాల వారోత్సవ కార్యక్రమం

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 5 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని వెంకటరెడ్డి పల్లి పంచాయతీ చియవరం సెక్టార్ లో.. తల్లిపాల వార్షికోత్సవం జరిగినది ఇందులో అంగనవాడి టీచర్లు ఏఎన్ఎం ఎంఎల్ హెచ్పి ఆశ డోక్రా మహిళలు గర్భవతులు బాలింతలు ఇతరులు పాల్గొన్నారు తల్లిపాలు ప్రాముఖ్యత గురించి తెలపడం జరిగినది గర్భవతులకు శ్రీమంతాలు జరిపించడం అయినది తరువాత ర్యాలీ జరిపించడం అయినది..



## అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఏ కార్యక్రమం జరపాలనుకున్న కొడంగల్ పోలీస్ వారికి తప్పకుండా ముందుస్తూ సమాచారం ఇవ్వాలి.

కొడంగల్ మండల్ ఆగస్టు 05 జనసముద్రం న్యూస్:

అందరికి నమస్కారం కొడంగల్ పోలీస్ వారి విజ్ఞప్తి కొడంగల్ ప్రజా సంఘాల ప్రతినిధులకు ప్రజాప్రతినిధులకు వివిధ పార్టీ నాయకులకు కొడంగల్ ఎస్హెచ్ఓ శివరాములు గౌడ్ గారి విజ్ఞప్తి అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఏ కార్యక్రమం జరపాలనుకున్న కొడంగల్ పోలీస్ వారికి తప్పకుండా ముందస్తు సమాచారం ఇవ్వాలి ఎందుకనగా కొడంగల్ చౌరస్తాలో ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండ ప్రజా సామూహం ఏర్పడితే ట్రాఫిక్ అంతరాయం జరిగే అవకాశం ఉంది పోలీస్ వారి అనుమతి మరియు సమాచారం మాకు ఇచ్చినచో ట్రాఫిక్ అంతరాయం జరగకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజా సంఘాల కార్యక్రమాలు అనగా పాలాభిషేకాలు మహానుభావులు బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి పూలదండ ఆవిష్కరణ లు మరియు తదితర కార్యక్రమాలు చేయబోయే ముందు తప్పకుండా పోలీస్ వారికి ముందస్తు సమాచారం ఇచ్చి అనుమతి తీసుకోవాల్సిందిగా కొడంగల్ ప్రజా ప్రతినిధులకు సంఘ నాయకులకు హెడ్ కానిస్టేబుల్ శివరాములు గౌడ్, విజ్ఞప్తి చేశారు కొడంగల్ అంబేద్కర్ చౌరస్తా దగ్గర ట్రాఫిక్ నిబంధన పాటించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అక్కడ జరిగే కార్యక్రమాలను సజావుగా జరిగే విధంగా బందోబస్తు ఇస్తామని శివరాం గౌడ్ హెడ్ కానిస్టేబుల్ కొడంగల్ ప్రజలకు ప్రజాప్రతినిధులకు సంఘ నాయకులకు విజ్ఞప్తి చేశారు.

## కొడంగల్ మండల్ డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ బాధ్యతాలు చేపట్టారు.



కొడంగల్ మండల్ ఆగస్టు 05 జనసముద్రం న్యూస్:

కొడంగల్ డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ కొడంగల్ మండల డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ నగరంలోని ఖైరతాబాద్ నుంచి కొడంగల్కు బదిలీపై వచ్చినట్లు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉంటూ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కాగా ఆయన స్థానంలో డిప్యూటీ తహసీల్దార్గా ఉన్న నరసింహులు దోమ మండలానికి బదిలీ అయ్యారు.




## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి పోస్టర్లు ఆవిష్కరణ



(జనసముద్రం న్యూస్ గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) ద్వారకాతిరుమల, ఆగస్టు 5: భారతమాత ముద్దుబిడ్డ తొలి తెలుగు బహుజన చక్రవర్తి శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 374 .వ జయంతి ఆహ్వానం పోస్టర్లను జై గౌడ్ జిల్లా అధ్యక్షులు పరస వీర్రాజు మరియు జిల్లా కార్యదర్శి మిడతా చందు ఆధ్వర్యంలో మండలంలోని పంగిడి గూడెం గ్రామంలో సోమవారం ఉదయం ఆహ్లాదకరమైన వాతావరణంలోఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి. రాష్ట్ర అధ్యక్షులు చిట్టి బొమ్మ కిషోర్ గౌడ్ పాల్గొనిమాట్లాడుతూ 17 వ సంవత్సరం ఈనెల 11 తేదీన హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. భరతమాత ముద్దుబిడ్డగా తొలి తెలుగు చక్రవర్తిగా ఏడున్నర నెలలు నల్గొండ సామ్రాజ్యాన్ని పాలించి గోదావరి నది, కృష్ణానది, భీమా నది, మధ్యనున్న ప్రాంతాన్ని 30 సంవత్సరాలు పాలించి 21 కోటలు కట్టించిన చక్రవర్తి శ్రీశ్రీశ్రీ సర్దార్ పాపన్న మహారాజ్ చరిత్ర ప్రపంచ ప్రసిద్ధిగాంచిందని లండన్ లో ఉన్న కేం బ్రిడ్జి యూనివర్సిటీ రెండు పుస్తకాలలో చరిత్రను ముద్రించి బ్రిటిష్ ప్రభుత్వం లండన్ లోని విక్టోరియా అండ్ అల్బర్ట్ మ్యూజియంలో సర్దార్ పాపన్న మహారాజ్ శాశ్వత శిలా గ్రహాన్ని ఏర్పాటు చేసిందన్నారు.అనంతరం వేరువేరు ప్రాంతాల నుండి వచ్చిన గౌడ కులస్తులకు నూతన జిల్లా, నియోజకవర్గలు,మండలాలు, గ్రామల, కమిటీ సభ్యులకు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల .గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## దొనకొండ నూతన తాసిల్దారిగా బి. రమాదేవి





జనసముద్రం న్యూస్ (దొనకొండ ప్రతినిధి)
స్థానిక దొనకొండ మండలానికి నూతన ఎమ్మార్వో గా బి. రమాదేవి నియమించబడ్డారు మార్కాపురం డివిజన్లో పలుచోట్ల తాసిల్దారిగా పనిచేస్తూ ఎలక్షన్ల సందర్భంగా నెల్లూరు జిల్లాకు వెళ్లడం జరిగిందని తాసిల్దార్ బి. రమాదేవి తెలియజేశారు ఇప్పుడు దొనకొండ తాసిల్దారిగా పదవి బాధ్యతలు చేపట్టడం జరిగిందని బి రమాదేవి తెలియజేశారు దొనకొండ ఎమ్మార్వో గా నూతనంగా ఎన్నికైన సందర్భంగా జై మాదిగ సేవా సంఘం వ్యవస్థాపకులు కొదముల బెంజిమెన్ దర్శి నియోజకవర్గ మాల మహానాడు కన్నా మరియు రెవెన్యూ శాఖ సిబ్బంది అదేవిధంగా జర్నలిస్టులు ఎలక్ట్రానిక్ అండ్ ప్రింటింగ్ మీడియావారుఎమ్మార్వో కి పుష్పగుచ్చం ఇచ్చిశాలువాలతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది

## వాసవి & వనిత క్లబ్ ఆధ్వర్యంలో ప్రతినెల 12 మంది పేదవారికి 500 చొప్పున సహాయం

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
రిపోర్టర్ ఆగస్టు 5 జనసముద్రం న్యూస్:
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించు వాసవి చేయుట కార్యక్రమంలో ప్రతినెల 12 మంది పేదవారికి ఒక్కొక్కరికి 500/- రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతున్నది
ఈ కార్యక్రమమును ఈరోజు రైల్వే కోడూరు కన్యకా పరమేశ్వరి తల్లి బాలాలయమునందు నిర్వహించబడినది,
ఈ కార్యక్రమమునకు హాజరైన వారు తిరునామల కుమాం,వాసవిక్లబ్‌పెసిడెంట్,తిరునామల సత్యనారాయణ ,వాసవి క్లబ్ సెక్రటరీ క్రలువ సోమశేఖర్ వాసవి క్లబ్ కోశాధికారి వేమ మంజుల వనిత క్లబ్ ప్రెసిడెంట్ గర్రె



విజయలక్ష్మి వనిత క్లబ్ సెక్రటరీ ,జోనల్ చైర్మన్ సుమన్ కుమార్ మరియు క్లబ్ సభ్యులు కర్నాటి వెంకట సుబ్రహ్మణ్యం కామిశెట్టి గోవర్ధన్ రావు తాళ్లపాక సోమశేఖర్ గర్రే నరసయ్య

## డిండిలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం






జనసముద్రం ఆగస్టు 5: డిండి:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని పురస్కరించుకొని నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు డిండి మండల కేంద్రంలో కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ ఆగస్టు 5 నుండి 9 వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని,మన పరిసరాలలో చెత్తాచెదారంపేర్కొనకుండాపరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ ఉంచుకోకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇందులో భాగంగా స్థానిక జడ్పీ హైస్కూల్, మోడల్ స్కూల్ విద్యార్థులచే గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు,పోలీస్ బృందం,గ్రామ కార్యదర్శి జంగయ్య ,వైద్య సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయ బృందం,మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామపంచాయతీ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది,ఆశా వర్కర్లు,వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## దొనకొండ బిజెపి మండల అధ్యక్షులు పోతురాజు వెంకట్రామయ్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కాలనీవాసులు ఎండిఓ కి పలు సమస్యలపై వినతి పత్రం అందించడం జరిగింది

జనసముద్రం న్యూస్ (దొనకొండ ప్రతినిధి)
స్థానిక దొనకొండ మండలంలో దొనకొండ బిజెపి మండల అధ్యక్షులు పోతురాజు వెంకట్రామయ్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కాలనీవాసులు విద్యుత్ స్తంభాలు వీధిలైట్లు రోడ్లు సమస్యల గురించి ఎండిఓ వసంతరావు నాయక్‌కివినతిపత్రం అందించారు ఎండిఓ అనుకూలంగా స్పందించి తమ సమస్యలను పై అధికారులకు తెలియజేసి సమస్యలు తీరేటట్లు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో దొనకొండ మండల బిజెపి అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు నాయకులు ఎన్టీఆర్ కాలనీవాసులు పాల్గొనడం జరిగింది



## నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ 6 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల



జనసముద్రంన్యూస్, ఆగస్టు 5, పల్నాడు జిల్లా, మాచర్ల.
ఎగువ ప్రాజెక్టు అయిన శ్రీశైలం నుండి నాగార్జునసాగర్ ప్రాజెక్టు కి నీటి ప్రవాహం కొనసాగుతోంది. సోమవారం మధ్యాహ్నం సమయానికి 6 క్రస్ట్ గేట్లు అధికారులు ఎత్తడం జరిగింది. సాయంత్రానికి 8 నుండి 10 క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నట్లు ప్రాజెక్ట్ అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం 6 క్రస్ట్ గేట్లను పది అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని అధికారులు విడుదల చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రాజెక్ట్ అధికారులు ఇప్పటికే పోలీస్ శాఖ వారికి పలు సూచనలు చేశారు. అధికారుల ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ శాఖ వారు ప్రతిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. స్థానిక మత్స్యకారులకు, పలువురు పర్యాటకులకు హెచ్చరికలు జారీ చేశారు.

## గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు సిపిఐ పార్టీని బలోపేతం చేయాలి

**- బిజెపి - ఆర్ఎస్ఎస్ ప్రజాస్వామ్యాన్ని కాల రాస్తున్నాయి..**
**- ప్రజాస్వామ్యం పరిరక్షణ- ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ శ్రేణులు పోరాటాలకు సిద్ధం కావాలి.**
**- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు**





జనసముద్రంన్యూస్, ఆగస్టు 5,
పల్నాడు జిల్లా,నరసరావుపేట.
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ని గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులు అహర్నిశలు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని షాదిఖానా లో సోమవారం జరిగిన సిపిఐ పార్టీ పల్నాడు జిల్లా కార్యకర్తల సమావేశంలో ముప్పాళ్ళ నాగేశ్వరరావుముఖ్యఅతిథిగాపాల్గొనిప్రసంగించారు. సిపిఐపార్టీశతవసంతాలవేడుకలకు సిద్ధమవుతుందని ఇందులో భాగంగా దేశ రాజకీయ పరిస్థితులను సమీక్షించి సిపిఐ పార్టీని ప్రజల పార్టీగా బలోపేతం చేసేందుకుజాతీయ, రాష్ట్ర పార్టీలు నిర్ణయించాయని అన్నారు. గత ఎన్నికలకు ముందు బిజెపి 400 సీట్లు గెలుస్తామంటూ ప్రకటించిందని, సిపిఐ పార్టీ ఇండియా కూటమి చేసిన పోరాటాలతో బిజెపి 240 స్థానాలకే పరిమితమైందని అన్నారు. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం టిడిపి, ఆర్ జె డి పార్టీల అండతో కొనసాగుతుందని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ప్రతిపక్షాలను భయపెట్టి బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు.
నరేంద్ర మోడీ గత పదేళ్ల పాలన అవినీతి, అక్రమాలు, ప్రజాధనాన్ని కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టడం, ప్రైవేటీకరణ, ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయటం తో గడిచిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం తీరని నష్టం చేసిందని రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాలకు నిధులు ఇవ్వకుండా అడ్డుకుందని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని అమ్మకానికి పెట్టి కార్మికులను రోడ్డెక్కించిందని అన్నారు. రాష్ట్రంలో రాజధాని అమరావతి రైతులకు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కార్మికులకు సిపిఐ పార్టీ అండగా నిలిచి పోరాటాలు చేసిందని అన్నారు. రాష్ట్రంలో గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన అవినీతి, అక్రమాలు, దళితులపై దాడులకు వ్యతిరేకంగా సిపిఐ పార్టీ చేసిన పోరాటాలను ముప్పాళ్ళ గుర్తు చేశారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం అమరావతి నిర్మాణానికి, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేందుకు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ తరలింపును నిలిపివేసేందుకు, రాష్ట్ర విభజన హామీలను అమలు చేసేందుకు కృషి చేయాలని కోరారు. సిపిఐ పార్టీ నూరు వసంతాలు జరుపుకుంటున్న సందర్భంగా గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేస్తామని ఇందుకోసం జిల్లా, మండల, గ్రామస్థాయిలో శాఖలను ఏర్పాటు చేసి, నెలవారి సమావేశాలు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు ముప్పాళ్ళ పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గం సభ్యులు జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే ఐదేళ్లలో పార్టీ శ్రేణులు ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేసి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గత ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐ పార్టీ దేనని, పలువురు నాయకులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రాణార్పణ చేశారని అన్నారు. అమరులైన పార్టీ నాయకుల కోసం గ్రామ గ్రామాన సభలు సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కే వి వి ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్రానికి ముందు దేశంలో పోరాటాలు చేసిన ఘనత సిపిఐ పార్టీ అని స్వాతంత్రం మన జన్మ హక్కు అంటూ నినదించిన పార్టీ సిపిఐ అని అన్నారు. ఎన్నో భూ పోరాటాలు చేసామని దున్నేవాడికే భూమి అన్న నినాదం తమ పార్టీదని అన్నారు. రాష్ట్రంలో భూసంస్కరణల చట్టాన్ని తీసుకొచ్చామన్నారు. పార్టీ శ్రేణులు గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, ఏరియా కమిటీ కార్యదర్శులు మందపాటి రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, స్వాతి, నిర్మల, సుబ్బయమ్మ, బాబురావు, బి శ్రీను, ఉలవపూడి రాము, సత్యనారాయణ రాజు, ఇర్మియ, మునుగోటి శ్రీను, కోటేశ్వరరావు , షేక్ సుభాని పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా ఆయకట్టు స్థిరీకరణకై ఎస్ఎల్బీసీ,డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ను పూర్తి చేయాలి

**-చిత్తశుద్ధితో ప్రభుత్వం హామీలను అమలు చేయాలి...**
**-సీపీఐ డిండి మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో కామ్రేడ్ పల్లా వెంకట్ రెడ్డి**





జనసముద్రం ఆగస్టు 5: డిండి:
దేవరకొండ,మునుగోడు నియోజకవర్గాల ప్రజల చిరకాల స్వప్నం ఎస్ఎల్బీసీ,డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అన్నారు.సోమవారం డిండి మండల నిర్మాణ కౌన్సిల్ మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కేవలం కమిషన్ ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు మీద శ్రద్ధతో కాలయాపన చేసి నల్లగొండ జిల్లా ప్రాజెక్టులను గాలికొదిలేసిందని అన్నారు.నక్కలగండి ప్రాజెక్టు వద్ద కుర్చీ వేసుకొని కూర్చొని పూర్తి చేస్తానన్న మాజీ సీఎం కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో ఎన్నడూ పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. కాంగ్రెస్ హయాంలో స్వర్గీయ వైఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో సొరంగమార్గం టన్నెల్ పనులు పూర్తి దశలో ఉండగా బిఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో 10 కిలోమీటర్లు పూర్తి చేయడానికి శ్రద్ధ చూపలేదని అన్నారు.ఎస్ఎల్బీసీ, నక్కల గండి ప్రాజెక్టు లను ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి రావడం శుభ పరిణామమని ప్రజా, రైతు ఆకాంక్షల మేరకు ప్రారంభించిన ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం వీలైనంత త్వరగా పూర్తి చేయాలనీ ఆయన కోరారు.డిండి లిఫ్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తికి 300 కోట్లు,ఎస్ఎల్బీసీ కి 800 కోట్లు కేటాయించిన ప్రభుత్వం వీలైనంత త్వరగా పూర్తి చేసి రైతాంగానికి సాగు,తాగు నీరు అందించాలని అన్నారు.రైతులకు రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని 15 ఎకరాల వరకు ఇవ్వాలని సీపీఐ, రైతు సంఘం డిమాండ్ చేస్తుందని అన్నారు. వృద్ధాప్య,వితంతు,వికలాంగుల పింఛన్లకు ఆన్లైన్ నమోదుకు అవకాశం కల్పించాలని,రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు,ఇండ్లు ఇళ్లస్థలాలు ఇచ్చి పేద ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.రైతు బీమా అమలు చేసి అసంఘటిత రంగకార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇండ్లను ఇస్తామని చెప్పిన నేపథ్యంలో పేదలకు ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో గుడిసెలు వేసుకున్న హైదరాబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్ ప్రజలకు పొట్టాలివ్వాలని అన్నారు. ఈనెల 22,23,24 తేదీల్లో రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆ సందర్భంగానే మండల,జిల్లా నిర్మాణ కౌన్సిల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.99 సంవత్సరాల సీపీఐ ఆవిర్భావ ఉత్సవాలు ఖాన్పూర్ లో నిర్వహించడం జరిగితుందని తెలిపారు.నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో పార్టీని మరింత పటిష్టం చేయాలనీ పల్లా వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ,జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి,రైతుసంఘంజిల్లాఅధ్యక్షులుఎండి.మైనోద్దీన్ ,సీపీఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శి తిప్పర్తి విజేందర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులుకేశవులు,లచ్చయ్య,నూనెవెంకటేశ్వర్లు,సోమి డిశ్రీనయ్య,ఎలిమినేటిహుస్సేన్,గోరటివెంకటయ్య,ఏ ఐవైఎఫ్‌జిల్లాసహాయ కార్యదర్శి ఎనమల్ల నవీన్,శాఖ కార్యదర్శులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన బాలబాట ఆర్గనైజర్ ల సమావేశం

### పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ వెంకట దాసు, దళిత బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుక్కమూడి ప్రసాద్





జనసముద్రంన్యూస్, ఆగస్టు 5,
పల్నాడు జిల్లా, మాచర్ల.
విద్య ద్వారానే సమాజంలో పేద వర్గాలు అభివృద్ధి చెందుతాయని బాలబాట ద్వారా దళిత పేద వర్గాలలో విద్యాభివృద్ధికి కార్డ్స్ సంస్థ చేస్తున్న కృషి శ్లాఘనీయం అని మాచర్ల మున్సిపల్ కమిషనర్ వెంకట దాసు అన్నారు. కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో బాలబాట ఆర్గనైజర్ల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా వచ్చి మాట్లాడారు.
మాచర్ల పట్టణంలోని పిడబ్ల్యుడి కాలనీలో ఏర్పాటు చేసినఈకార్యక్రమంలోఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ అధ్యక్ష వహించారు. అలాగే దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ... ప్రభుత్వం గురుకుల పాఠశాలలకు దళిత పేద వర్గాలను పోటీ పరీక్షలకు సిద్ధం చేసి, తద్వారా వాళ్లకు ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందించటం కార్డ్స్ సంస్థ కృషి అభినందనీయమని , నేటి పౌరులే దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం, భావితరాలకు నాంది అని అన్నారు.
ఈ కార్యక్రమంలో దళిత సేవాదళ్ పలన్నాడు కార్యదర్శి యేసుపోగు చంద్రారావు, బాలబాట ఏ సి ఓ పేరు పోగు ప్రసాద్, వినుకొండ రాంబాబు మాట్లాడారు. అనంతరం బాలబాట డీఓలలో 25 మందికి రెండవ నెల ప్రావిజన్స్ పంపిణీ చేశారు.1200 వందల కుటుంబాలకు 10 రకాల కూరగాయలవిత్తనాలుపంపిణీ చేశారు.
తదనంతరం పాటలు, బాలబాట గేయం ఆలపించారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## విజయవాడలో చీటీల పేరుతో జరుగుతున్న మోసాలు

## మూడు కోట్ల 50 లక్షలు స్వాహా

జనసముద్రం న్యూస్,విజయవాడ ప్రతినిధి,
రామవరప్పాడు,ఎన్టీఆర్ జిల్లా

అందరూ భవన నిర్మాణ కార్మికులే ప్రతిరోజు మనకు పనులు చెప్పే మేస్త్రి కదా అని నమ్మితే 50 మంది పైగా బాధితులకు ఒక్కొక్కరికి రెండు లక్షల పైనే అధిక వడ్డీ ఆశ చూపించి నాకు కోట్లల్లో ఆస్తి స్థలాలు ఉన్నాయని నమ్మించి ఒకటి కాదు రెండు కాదు మూడు కోట్ల 50 లక్షలు ఐపి నోటీసులు పంపించిన భవన నిర్మాణ కార్మికులను పనులకు పంపించే మేస్త్రి కోట వెంకట్ నాయుడు, గత నెల రోజులుగా తిరుపతి వెళ్ళాను అంటూ గుండు కొట్టించుకొని తిరుగుతూ డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే ఏమి చేసుకుంటారో చేసుకో నా దగ్గర డబ్బులు లేవని ఐపీ నోటీసులు ఇచ్చిన కోట వెంకట్ నాయుడు, బాధితులు ఇంటికెళ్లి అడగగా బాధితుల మీద తిరగబడుతున్నఅతని కుమార్తె అనూష, అల్లుడు రవి, పటమట పోలీస్ స్టేషన్ ఎదురుగా




ధర్నా చేస్తున్న బాధితులు,
ప్రభుత్వాలు పట్టించుకోని మాకు న్యాయం చేయాలి చంద్రబాబు నాయుడు గారు, పవన్ కళ్యాణ్ గారి దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్తున్నాం అంటున్న బాధితులు. ఈ ఐపీ వార్త వినగానే ఇద్దరు డబ్బులు దాచుకున్న బాధితులు అపస్మార క స్థితిలోనికి చేరుకున్నట్లు సమాచారం, నమ్మకంగా చీటీలువేసిచీటీమొత్తంచివరిదాకాపాడుకోకుండాఅట్టి




పెట్టుకున్న వారందరికీ కూడా మీ పిల్లల పెళ్లిళ్లు పెట్టుకున్నప్పుడు టైం కు ఇస్తాను ఈలోపు మీ దగ్గర ఉన్న ఖర్చయిపోతాయి కాబట్టి నా దగ్గర ఉంటే వడ్డీ పెరుగుద్దనినమ్మపలికిఅందరికీఎగనామంపెట్టాడని బాధితులువాపోతున్నారుఅతనినమ్మి పిల్లలు పెళ్లిళ్లు పెట్టుకున్నవారందరూ పెళ్లిళ్లు ఆపుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది అని వాళ్ల ఆవేదన

## స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమం

జనసముద్రం న్యూస్ ప్రతినిధి
కరీంనగర్ జిల్లా//హుస్నాబాద్//

సోమవారం రోజు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం నవాబుపేట గ్రామపంచాయతీలో జరిగింది.. స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో చెత్తను తొలగించి, మొక్కలు నాటాలని, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, త్రాగునీరు కలుషితం కాకుండా, మురుగు ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు .వ్యక్తిగత పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకంతోవచ్చేదుష్ప్రభావాలపై అవగాహన కల్పించి పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాల్లో పారిశుద్ధ్య




పనులు చేపట్టాలన్నారు. ప్రజా ప్రతినిధులతో పాటు, యువజన స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. వన మహోత్సవం ద్వారా ఖాళీ స్థలంలో మొక్కలు నాటగలరు అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, కార్యదర్శి సి సంపతి, ఫీల్డ్ బోయిని మల్లయ్య, జడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ రాజయ్య తాజా మాజీ సర్పంచి సుద్దాల ప్రవీణ్, మాజీ వార్డు సభ్యులు మాడ శీను, సోషల్ మీడియా అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్,జిల్లా వికలాంగుల కన్వీనర్ కంది నాగరాజు, గూళ్ళ రాజు, ఠాకుర్ దిలీప్ సింగ్, బుర్ర శీను, ఏఎన్ఎం రాణి, సీఏ బిళ్ళ శారద, చెప్పారా రజిత,కాశపాక సరిత, ఆశ వర్కర్లు సుంకే కల్పన , గొట్టే నిర్మల, రేణుక, పిల్లి స్వరూప, వర్కోలు రవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చింతపల్లి మండలంలోడిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్ ను వెంటనే ఆమోదించాలి

ఆగస్ట్ 5 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)
నల్లగొండ జిల్లాలో చామ పీడిత, ఫ్లోరైడ్ ప్రాంతాలైన దేవరకొండ మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించాలని లిసిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
సోమవారంరోజున చింతపల్లిమండల కేంద్రంలోని డిండి ఎత్తిపోతల పథకం డి పి ఆర్ వెంటనే అమలు చేయాలని ఈనెల 9న నల్లగొండలో జరుగు జిల్లా సదస్సు జయప్రదం చేయాలని కరపత్రం ఆవిష్కరించి ప్రచార జీపీ యాత్ర ప్రారంభించి ఈ సందర్భంగా కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ
2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో,30టీఎంసీలనీరుజిల్లాలోని సింగరాజుపల్లి గొట్టిముక్కుల చింతపల్లి లక్ష్మణాపురం శివన్న



గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించడం ద్వారా ఈ మునుగోడు దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగినకీలకమైనడి పి ఆర్ ను ఆమోదించకపోవడం అట్లాగే సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు.
ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని వెంటనే ఆమోదించి పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాసినిధులుమంజూరుచేసి పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు.
గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం ప్రాజెక్ట్ రిజర్వాయర్ పనులు నిధుల కేటాయింపు విషయములో నిర్లక్ష్యం చేస్తే , ప్రజల నుండి తిరుగుబాటు ఎదురుకోవలసిన పరిస్థితి వస్తుందని తెలిపారు వెంటనే ముఖ్యమంత్రి ప్రాజెక్టు చేయడానికి కావలసిన ఏదైనా కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న నల్లగొండలో ప్రాజెక్టుపై సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సులో మునుగోడు దేవరకొండ ప్రాంతంలోని రైతులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు
ఈ సమావేశంలో సిపిఎం చింతపల్లి మండల కార్యదర్శి వుడుగుండ్ల రాములు పీఏ పల్లి మండల కార్యదర్శ పెరిక విజయ్ కుమార్ పి యాదయ్య ఎండిసర్దార్ఏర్పుల మహేష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 374వ జయంతి జాతీయ

## వారోత్సవాల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

జనసముద్రం న్యూస్ ప్రతినిధి
కరీంనగర్ జిల్లా//హుజూరాబాద్//

శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 374వ జయంతి జాతీయ వారోత్సవాలు వాల్ పోస్టర్లను జై గౌడ ఉద్యమం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అనపురం తిరుపతి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరమండ్ల సదానందం గౌడ్, జిల్లా యూత్ అధ్యక్షుడు మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్, మండలఅధ్యక్షుడుకందాలరాజు గౌడ్, హుజురాబాద్ అధ్యక్షుడు శ్రీపతి కుమార్ గౌడ్ ల ఆధ్వర్యంలో సోమవారం సైదాపూర్ క్రాస్ రోడ్ లోని సర్వాయి పాపన్నవిగ్రహంవద్దవాల్పోస్టర్లనుఆవిష్కరించారు. ఈనెల 11న హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో



జయంతి వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, మహేష్ గౌడ్, గౌడ సంఘం జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు హాజరవుతారని, పెద్ద ఎత్తున గౌడ సంఘం నాయకులు, కార్యకర్తలు, కులాభిమానులు హాజరైకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.
ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మ్యాడ గోనిబుచ్చయ్య గౌడ్, మాటూరి శ్రీనివాస్ గౌడ్,పల్లెర్ల కొమురయ్య గౌడ్,తాళ్లపెల్లి రాజమౌళి ,చింతల (సిరిసేడు) సారయ్య గౌడ్,మండ శ్రీనివాస్ గౌడ్ , మాటూరి మొగిలి గౌడ్, ముంజల రఘుపతి గౌడ్ , తాడూరి శ్రీనివాస్ గౌడ్ , మార్కశ్రీకాంత్ గౌడ్, వడ్లకొండ కిరణ్ కుమార్ గౌడ్, గట్టు వీరన్న గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్య టాలెంట్ టెస్టులో ఉత్తీర్ణత సాధించిన ఇద్దరు విద్యార్థులు

ఆగస్టు 5(జనసముద్రంన్యూస్ చింతపల్లి ) రెయిన్బో స్కూల్ డైరెక్టర్ కాజా నవాజ్..చింతపల్లి మండలం మాల్ రెయిన్బో ఇంటర్నేషనల్ స్కూల్లో శనివారము, ఆదివారం 70 మంది విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించగా జడ్పిహెచ్ఎస్ కోలుకులపల్లి గ్రామానికి చెందిన పద్మ సుబ్బయ్య కూతురు కే .నిషిత 8 క్లాస్, జడ్పిహెచ్ఎస్ పాత మాల్ కు చెందిన గౌరీ సంజీవరావు కూతురు టి. మహేశ్వరి 8వ తరగతి ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కాజా నవాజ్ మాట్లాడుతూ 8 ,9 ,10 తరగతు లకు మూడు సంవత్సరాలు ఉచిత విద్య అందిస్తామని వారు తెలిపారు. టాలెంట్ టెస్ట్ లో కాకుండా ప్రతి సంవత్సరం మానవతా దృక్పథంతో




ఏ ప్రైవేట్ స్కూళ్లలో లేని విధంగా లిసుమారు 30 మందికి ప్రతి సంవత్సరం ఉచితంగా చదివిస్తున్నామని వారు తెలిపారు. ప్రిన్సిపాల్ .వీరేశం, పాఠశాల సిబ్బంది, శంకర్ .కళమ్మ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ రెయిన్బో బేర్నర్స్ లీ ఎడ్యుకేషన్ సొసైటీ అండ్ హ్యాపీ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్స్ రాజ్ కుమార్ సావత్ ,లూయిస్ విన్సెంట్, మాల్ బ్రాంచ్ డైరెక్టర్. కాజ నవాజ్ ప్రిన్సిపాల్ . వీరేశం సార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పిన్నెల్లి బెయిల్ పిటిషన్ ను వచ్చేవారానికి వాయిదా వేసిన హైకోర్టు

జనసముద్రంన్యూస్,ఆగష్టు5,
పల్నాడు జిల్లా, మాచర్ల.

మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తనకు బెయిల్మంజూరుచేయాలంటూహైకోర్టునుఆశ్రయించారు . సోమవారం విచారణకు స్వీకరించిన హైకోర్టు పిన్నెల్లి బెయిల్ పిటిషన్ ను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.



## నూతనతహసీల్దార్ ను కలసిన గంజి నరేష్

జనసముద్రం న్యూస్,05 ఆగస్టు,రాప్తాడు.
నూతనంగా రాప్తాడు మండల తాసిల్దార్ గా పి. విజయ కుమారి గారు బాధ్యతలు స్వీకరించారు.
ఈ సందర్భంగా తెలుగుదేశం ఎస్ సి సెల్ కమిటీ నాయకుడు గంజి నరేష్(ఎస్ సి సెల్ నియోజకవర్గం అధికారిక ప్రతినిధి) శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.



## తల్లిపాల వారోత్సవాలు



(జనసముద్రం న్యూస్ గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) పంగిడిగూడెం, ఆగస్టు 5: ద్వారకాతిరుమలమండలంరాజాపంగిడిగుడెంగ్రామంలోని అంగన్వాడి కేంద్రనందు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ను వైభవంగా నిర్వహించారు.
ఈ కార్యక్రములో జంగారెడ్డిగూడెం ఐ సి డిఎస్ ప్రాజెక్ట్ పరిదిలో గల ద్వారకాతిరుమల సెక్టార్ సూపర్ వైజర్ టి. మేరి మరియు మాట్లాడుతు తల్లిపాల వల్ల శిశువులకు కలిగే ప్రయోజనాలను, పోషక విలువలను, గర్భిణీలు. బాలింతలు తీసుకోవలసిన ఆరోగ్యపరమైన విషయాలను అంగన్వాడీ లబ్దిదాలులకు వివరించారు. ఈ సంవత్సరం తల్లిపాల వారోత్సవాల థీమ్ అంతరాలను పూరించి .తల్లిపాల సంస్కృతిని ప్రాత్సోహించడం తెలిపారు
కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, ఆశవర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్ని . మరియు తదితరులు పాల్గొన్నారు

## పలు కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

మంచిర్యాల పథినిధి,ఆగస్టు 5 (జనసముద్రం న్యూస్) సోమవారం నాడు జన్నారం మండలం లో పలు కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు పటేలు స్వచ్ఛ ధనం- పచ్చదనం కార్యక్రమం లో పాల్గొని చెట్లు నాటి ప్రజలకు అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరూ పరిసరాలు శుభ్రంగా ఉంచాలి అని అన్నారు,
తపాల్పూర్ గ్రామం లో పాల్గొని సబ్ అంగన్వాడీ సెంటరు ను ప్రారంభించారు,చింతగుడా సహకార సంఘం ఆధ్వర్యంలో తపాల్ పూర్ లో ఏర్పాటు చేసిన నూతన పెట్రోల్ బంకు ను ప్రారంభించారు, జన్నారం మండల కేంద్రం లోని ఎంపిడిఓ ఆఫీస్ నందు



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేశారు, ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన్నారం మండలం లో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం.




మంచిర్యాల పథినిధి,ఆగస్టు 5 (జనసముద్రం న్యూస్) జన్నారం మండల కేంద్రము లో జరిగినటువంటి స్వచ్ఛ ధనం -పచ్చదనం కార్యక్రమం ను పంచాయితీ అధికారుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కలిగే విధంగా ర్యాలీ నిర్వహించి అధికారులు, విద్యార్థులు , అంగన్వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాలు మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు ,పాల్గొన్నారు స్వచ్ఛధనం, పచ్చదనం కార్యక్రమం లో బాగంగా ఈరోజు అధికారులు మాట్లాడుతూ గ్రామం మరియు పరిసర ప్రాంతాలు మరియు పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటే మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ ,మొదలగు వ్యాధులు అరికట్టే విధంగా చెట్లు నాటి కాలుష్యాన్ని అరికట్టే విధంగా కృషి చేయాలని అందరూ చెట్లు నాటి వాటిని సంరక్షించి పెంపొందించాలి అని సూచించారు ,విటీ అన్నింటిపై ఎక్కవ అవగాహన పెంచి ప్రతి ఒక్కరి ఇంట్లో దమల బెడద లేకుండా చూడాలి అని వారు అన్నారు ,అందరూ కూడా మి చుట్టూ పక్కల నీరు నిలువ ఉండకుండా చూడాలి అని అన్నారు ,ప్రతి ఒక్క విద్యార్థి వారి పుట్టిన రోజున ఒక మొక్క నాటాలి అని సూచించారు, కుక్కల గణన చేసి వాటి బెడద లేకుండా చూస్తాము అన్నారు , ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు

## మానవ వికాస వేదిక మహాసభలను విజయవంతం చేయాలి

జనసముద్రం న్యూస్ రిపోర్టర్
కరీంనగర్ జిల్లా//హుజూరాబాద్//

మానవ వికాస వేదిక 20 ఏళ్ల ఉత్సవ మహాసభలను విజయవంతం చేయాలనీ ఆ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంటాల బుచ్చయ్య పిలుపునిచ్చారు .ఆదివారం హుజురాబాద్ వికాస కేంద్రంలో మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. సెప్టెంబర్ 14.15.తేదీల్లో హైదరాబాద్ లోని హ్యూమనిస్ట్ కేంద్రంలో ఈ సభ జరగనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాగరాజు ,వెంకన్న, మల్లయ్య ,మల్లేష్ , రాజేందర్,చల్లూరి రాజు, అశోక్ రఫీ ,తదితరులు పాల్గొన్నారు




## చొప్పదండి తాసిల్దార్ నవీన్ కుమార్ ను కలిసిన చిన్ననాటి మిత్రులు



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండిమండలకేంద్రంలోనితాసిల్దార్ కార్యాలయంలో నూతన తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన పి.నవీన్ కుమార్ ను, (చిన్ననాటి పదవతరగతి మిత్రులైన) మండలంలోని ఆర్న కొండ అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ తమ్మడి కనుకరాజు, తమ్మడి రాజేందర్లుమర్యాదపూర్వకంగాకలిసిమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## మాజీ కౌన్సిలర్ వెంకటేష్ కి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.05) జనసముద్రం న్యూస్ హౌజింగ్ బోర్డు ఇందిరనగర్ కాలనీకి చెందిన కాప్రా పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జలగం వెంకటేష్ అకాలమరణం చెందాడు.ఈ సందర్భంగా కాలనీ వాసులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**కాలనీవాసులు మాట్లాడుతూ**

వెంకటేష్ మృతి కాంగ్రెస్ పార్టీకి హౌసింగ్ బోర్డు వాసులకు తీరని లోటని అందరితో చేదోడువాదోడుగా ఉండేవాడని కాలనీలో ఏ సమస్య వచ్చినా తాను ముందుండి నాయకులతో,అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించే వారిని అన్నారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డ్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ కుమార్,మల్లికార్జున్,కిషోర్,వేణు, అనిల్,రమేష్,గణేష్,తరుణ్,నిక్కి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

వెల్దండ, ఆగస్టు06(జనసముద్రం న్యూస్) అనారోగ్యంతో మృతి చెందిన జంగిలి మొగులమ్మ కుటుంబానికి 10000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్... వెల్దండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుడు మాజీ వార్డు సభ్యులు జంగిలి ప్రసాద్ వాళ్ళ అమ్మ అనారోగ్యంతో పది రోజుల క్రితం మృతి చెందింది ఈ విషయం తెలుసుకున్న స్థానిక మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ దశదిన కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి తన వ్యక్తిగతంగా కుటుంబ సభ్యులకు 10000 ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్లా మధుసూదన్



రెడ్డి జంగిలి యాదగిరి జంగిలి ఆనంద్ పోలే అశోక్ జంగిలి ప్రవీణ్ జంగిలి యాదగిరి జోగు రవికుమార్ శేఖర్ శ్రీను ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి (ఎల్ఓసి) చెక్కుల పంపిణీ




యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 5 / జనసముద్రం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం రోజు స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను భువనగిరి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 69 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ ద్వారా చాలా మందికి మంచి ప్రయోజనం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం , పాశం శివానంద్ , ఎడ్ల శ్రీనివాస్ , శివకుమార్ , ఎన్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుర్రం చిన్న ఎల్లారెడ్డి ట్రస్ట్ వారి జ్ఞాపకార్థం పారిశుద్ధ్య కార్మికులకు రేయిన్ కోట్లు పంపిణీ

చొప్పదండి(జనసముద్రం న్యూస్): పురపాలక సంఘం చొప్పదండి పట్టణ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డిల చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో కీ.శ గుర్రం చిన్న ఎల్లారెడ్డి ట్రస్ట్ వారి జ్ఞాపకార్ధం వారి మనవలు మనవరాళ్ళు శైలెందర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, మదన్మోహన్ రెడ్డి, వంశీధర్ రెడ్డి, సుజిత్ రెడ్డి, చంద్రకళ, శశికళ, సృజన గారలు పారిశుద్య కార్మికులకు రేయిన్ కోట్లు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి కౌన్సిల్లర్లు అశోక్ మున్సిపల్ మేనేజర్



ప్రశాంత్ నాయకులు సాంబయ్య రామకృష్ణ గంగయ్య నరేశ్ కృష్ణ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అంజయ్య మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ప్రజావాణికి 90 దరఖాస్తులు



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.05, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన ప్రసాద్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 90 దరఖాస్తులు అందినట్లు ఆయన తెలిపారు. ఇందులో రెవెన్యూ శాఖ 59,జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 10,పంచాయతీ శాఖ 7,విద్యాశాఖ 3,జిల్లా పరిషత్ 2,జిల్లా ఉపాధి కల్పన 2,మున్సిపాలిటీ 2,ఇతర శాఖలకు సంబంధించినవి ఉన్నట్లు తెలిపారు.

## ఉచిత కూరగాయల విత్తనాలు పంపిణీ చేసిన కలెక్టర్



ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) ఆగస్టు 5 ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులోని కె వి కాంప్లెక్స్ లో సోమవారం ఏర్పాటు చేసిన ఆత్మ గిరిజనులకు కూరగాయ విత్తనాలు ఉచిత పంపిణీ గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాన్ని జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఐటీడీఏ ప్రాజెక్టుఅధికారి కుష్బూ గుత్తాతో కలిసిన అనంతరం కాంప్లెక్స్ ఆవరణలో మొక్కలు నాటారు

ఈ కార్యక్రమంలో ఐటిడిఏ హార్టికల్చర్ అధికారులు ఉత్తమ అధికారులు లు తదితరులు పాల్గొన్నారు

## తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చిన ధనావత్ కళ్యాణ్ నాయక్..

**- విద్యాభ్యాసాల్లో ఉత్తమ ఉత్తీర్ణత ..**
**- ధనావత్ తిరుపతి రంగమ్మ కుమారుడు..**
**- తన తండ్రిది హమాలి వృత్తి....**
**- ఏ ఈ ఈ పరీక్ష ఫలితాల్లో ర్యాంక్ సాధించి నీటిపారుదల శాఖలో నియమకం..**
**- ఆనందం వ్యక్తం చేసిన మాలోత్ దశరథ్ నాయక్,...**

జనసముద్రం న్యూస్, మిర్యాలగూడ, ఆగస్టు 5 : హమాలీ కుమారుడు టీజీపీఎస్సి వెలువర్చిన ఏఈఈ పరీక్ష ఫలితాల్లో ర్యాంక్ సాధించి ఏఈఈ గా ఎంపికై నీటి పారుదల శాఖలో నియా మకం అయ్యారు ధనావత్ కళ్యాణ్ నాయక్.కష్ట పడ్డాడు..తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాడు..

**వివరాల్లోకెళ్తే..**



మిర్యాలగూడమండలంలోని జంకుతండ గ్రామానికి చెందిన ధనా వత్ తిరుపతి,రంగమ్మ దంపతుల కుమారుడుధనావత్కళ్యాణ్ నాయక్.తండ్రి హమాలీ కార్మికుడు తల్లి గృహిణి వ్యవసాయ పనులు చేస్తుంది.తన తల్లిదండ్రులు పడుతున్న కష్టాలు చూసినకళ్యాణ్ఎలాగైనవాళ్ల ఆశయం నెరవేర్చాలని పట్టుదలతోఅహర్నిశలుకష్టపడిఈశాఖలోనియామకం అయ్యారు.కళ్యాణ్ నాయక్ పదవ తరగతి వరకూ స్థానిక కాకతీయ పాఠశాలలో చదివి 9 జిపిఏ శాతం మార్కులు సాధించగా, ఇంటర్ విద్యాభ్యాసం నారాయణ కాలేజీ కుంట్లూరు లో ఎంపీసీ చదవి 97.8% మార్క్స్ తో ఉత్తీర్ణుడు అయ్యాడు.బీటెక్ నిట్ సివిల్ ఇంజనీరింగ్ గా రాయపూర్ 8.17(జీపీఏ)తో పూర్తి చేశారు. ప్రస్తుతం ఎంటెక్ ద్వితీయ సంవత్సరంఉస్మానియాయూనివర్సిటీలోచదువుతూనే పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయి ఏఈఈ ఉద్యోగం సాధించాడు.

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు,...ఆనందం వ్యక్తం చేస్తున్నారు మరియు బంజారా ఉద్యోగుల రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు.

## పచ్చని చెట్లే ప్రగతికి మెట్లు మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్

వెల్దండ,06(జనసముద్రం న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం స్థానిక కడ్తాల్ మండల బాల బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని దశరథ్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా ఒక మొక్క నాటితే అదే వృక్షమై ఫలాలతో పాటు మనకు వాతావరణ సమతుల్యతకి దోహదపడుతుందని తెలియజేశారు.

గత ప్రభుత్వంలో కూడా తెలంగాణకు హరితహారం అనే పేరుతో లక్షల మొక్కలను నాటి పచ్చదనాన్ని




పెంపొందించడానికి కృషి చేశారని తెలిపారు దీనికి అనుగుణంగా వచ్చినది స్వచ్ఛదనం పచ్చదనం అనే కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్నవాతావరణసమతుల్యతనుకాపాడాలంటే చెట్లు నాటడం మానవ మనుగడకు చాలా ముఖ్యమని తెలియజేశారు అదేవిధంగా ఫ్యాక్టరీల నుండి నిలబడే విష వాయువులను మరియు వాహనాల నుండి వెలుపడే చెడు వాయువులను ఒక్క చెట్టు మాత్రమే తీసుకొని మనకు ఆక్సిజన్ అందజేస్తాయి అందుకని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి మానవ మనుగడకు దోహదపడాలని తెలియజేశారు. అనంతరం కడ్తాల్ మండల ప్రధాన వీధుల గుండా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం తెలియజేస్తూ ర్యాలీని విద్యార్థులతో కలిసి నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మి నర్సింహా రెడ్డి ఎంపీడీవో సుజాత కడ్తాల్ మండల్ ఇన్చార్జి రామేశ్వరీ దేవి మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి నాయకులు స్థానిక నాయకులుపాండురాజేష్రాజేందర్ ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రావణమాసం సందర్భంగా స్వర్ణగిరి క్షేత్రంలో శ్రీ మహాలక్ష్మికి నవ కలశ ఆరాధన అభిషేకాలు పద్మావతి అమ్మవారికి ఘనంగా కుంకుమార్చన

జనసముద్రం జిల్లా ప్రతినిధి: శ్రావణమాసం సందర్భంగా స్వర్ణగిరి క్షేత్ర శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి నవ కలశ ఆరాధన చేసి పంచామృతాలైన పాలు , పెరుగు , తేనె , నెయ్యి , పంచదార మరియు పలు రకాల పండ్ల రసాలతో సుగంధ పసుపు కుంకుమలతో శ్రీ పద్మావతి అమ్మవారికి ఘనంగా అభిషేకం నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు శ్రీ మహాలక్ష్మి అమ్మవారినిపసుపుకుంకుమ వస్త్రాలతో అలంకరించి మహా మంగళ హారతులను సమర్పించారు. ఉదయం 10:30 నిమిషాలకు అఖిలాండే కోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు.

కల్యాణ మహోత్సవంలో దేవదేవుని కమనీయ దర్శనం భక్తులను మంత్రముద్రలను చేసింది. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆసనం పై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య మంగళ మూర్తులను మణిమయ వజ్ర శోభిత స్వర్ణ ఆభరణాలను , సుగంధ భరిత పుష్పమాలలను , పట్టు పీతాంబరాలతో దేదీప్యమానంగా అలంకరించి కొలువు తీర్చారు. ఆలయ అర్చకులు సాంప్రదాయంలో స్వామి అమ్మ వార్లకు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించి ఆనంద





కర్పూర హారతులను సమర్పించడం జరిగింది. సోమవారం రోజు స్వర్ణగిరిలో జరుగుతున్న అన్న ప్రసాద వితరణలో భాగంగా నేడు సుమారు 3 వేల మందికిపైగాభక్తులునిత్యాన్నప్రసాదాన్నిస్వీకరించారు.

సాయంత్రం 6:30 నిమిషాలకు స్వర్ణగిరి శ్రీవెంకటేశ్వర స్వామివారిని మాడవీధుల్లో ఊరేగిస్తూ భక్తులందరూ గోవింద నామాలను పఠిస్తూ మేళ తాళాల మధ్య అర్చకులు వేద మంత్రోచ్చారణలతో స్వర్ణగిరీషునికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.అనంతరంస్వర్ణగిరిశ్రీవేంకటేశ్వరస్వామివారికిసహస్రదీపాలంకరణసేవను నిర్వహించారు. ఉభయదేవేరులతో కూడి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు సర్వాలంకార భూషితులై వైభవోత్సవ మండపం నుండి కొలువు మండపానికి విచ్చేసి , దేదీప్యమానంగా ప్రకాశిస్తున్న సహస్ర దీపాల మధ్య ఉన్న ఊయలలో శ్రీ స్వామి వారు ఉభయదేవేరుల సమేతంగా ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ప్రీతికరమైన శ్రావణమాసం మొదటి రోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు ఆలయ ఆవరణలో ముఖ మండపంలో అమ్మవారికి సకల బంగారుభరణాలు, పట్టు వస్త్రాలుశ, పూలమాలలతో ,అలంకరించికొలువుతీర్చారు.

ఆపై సహస్రనామాలను పఠనం చేస్తూ పద్మావతి అమ్మవారికి కుంకుమ పూజలు జరిపి మహా మంగళ హారతులను సమర్పించినట్లు ఆలయ ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి గోపికృష్ణ మురళీకృష్ణలు తెలియజేశారు.

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పాంత జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని తాసిల్దార్ కు వినతి

ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) ఆగస్టు 5 జన్నారం: సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని సోమవారం జన్నారం తాసిల్దార్ వినతి పత్రం అందజేశారు. ఈ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలల కాలం పూర్తయినప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు అయ్యేంతవరకు పోరాటాలకు సిద్ధపడాలని. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్ అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి అనేకమైన హామీలను అమలు చేసేంతవరకు ప్రజలందరూ పోరాటాలకు సిద్ధపడాలని కోరారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల ఆగస్టు9న కలెక్టరేట్ ముందు ప్రదర్శన ధర్నాను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి. తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 12 రకాల నిత్యవసర సరుకులు అందించాలి. ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం తోపాటు, గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలను ఇవ్వాలి. అర్హులైన వారందరికీ ప్రభుత్వం వాగ్దానం ప్రకారం పెన్షన్ వెంటనే ఇవ్వాలి. రైతన్న రుణాలను రద్దు చేయాలి, కొత్త రుణాలు ఇవ్వాలి, పంట బీమా పథకం జూలై ఆగస్టు నెలలోనే అమలు చేయాలి.

వాస్తవ సాగుదారులందరికీ రైతు భరోసా అందాలి 20 ఎకరాలు లోపు ఉన్న వారిని ఎంపిక చేసి పది ఎకరాల వరకు రైతు భరోసా అందించాలి. కౌలు రైతులను గుర్తింపుకు నిర్దిష్ట చర్య చేపట్టాలి. కౌలు రైతులను గుర్తించి కుటుంబానికి మూడెకరాల వ్యవసాయ భూమిని కేటాయించాలి. ధరణి సమస్యలను వెంటనే




పరిష్కరించాలి. వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12, వేల జీవన వృత్తి వెంటనే అమలు చేయాలి. జీవన శైలికి అనుకూలంగా పెంచాలి. పోడు సాగుదాల అందరికీ పట్టాలను సాగు హక్కులను కల్పించాలి, వారి సమస్య పరిష్కరించాలి, వారికి రైతు భరోసా రైతుబంధు బ్యాంకు రుణాలు సదుపాయాలు కల్పించాలి. అసంఘటిత రంగంలోని భవన నిర్మాణ రంగం, మోటర్ రంగం, హమాలీరంగం,వర్తకవాణిజరంగాలుపనిచేస్తున్నటువంటి కార్మికులందరికీ అరువై సంవత్సరాల నిండిన ప్రతి కార్మికునికి ఆరు వేల పింఛన్ పథకం అమలు చేయాలి, వారికి ఈఎస్ఐ, హాస్పిటల్ నిర్మించి వైద్య సదుపాయాలను కల్పించాలి. భద్రతతో కూడిన చట్టాన్ని తీసుకురావాలి, సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయాలి. స్కాలర్ షిప్ ను ఫీజ్ రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ. బకాయిలను వెంటనే చెల్లించాలి. నిరుద్యోగ ఖాళీలపై శ్వేత పత్రం ప్రకటించి జాబ్ క్యాలెండర్ను విడుదల చేయాలి. గత ప్రభుత్వం నిర్మించిన రెండు పడకల గదులను వెంటనే అర్హులైన నిరుపేదలకు కేటాయించాలి. జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ భూములను. ప్రభుత్వంస్వాధీనపర్చుకోవాలని, జన్నారం మండలం చింతగూడ, పాపమ్మగూడ లోని సర్వేనెంబర్ 81/అ ఉన్న భూములలో గతంలో ఇండ్లు లేని పేదలకు కొందరికి ఇంటి స్థలం పట్టాలు ఇవ్వడం జరిగింది. మరికొందరికి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు పలుసార్లు అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకు వచ్చామని తెలిపారు. ఇల్లు లేని పేదలకు వెంటనే ఇంటి స్థలాలు కేటాయించాలని తెలియజేశారు. పలు డిమాండ్తో దశల వారి ఆందోళన.కార్యక్రమంలో భాగంగా అన్ని మండల కేంద్రాలలో ఆందోళన తాసిల్దార్ వినతి పత్రాలు ఆగస్టు 9న కలెక్టరేట్ ముందు ప్రదర్శలన ధర్నాలు విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలకు సిపిఐ ఎంఎల్ మాస్లైన్పార్టీ పిలుపునిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పురంశెట్టి బాపు,టీరమాదేవిసభ్యులుశంకర్,పోశవ్వ,రమాదేవి, రాజన్న,తదితరులు పాల్గొన్నారు.

# జీరో టికెట్స్ పై ఆర్ టి సి అధికారుల స్పెషల్ నిఘా









జనసముద్రంన్యూస్ 5 ఆగస్టు
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా ఆర్టిసి బస్సులలో అక్కడక్కడ కొన్ని కొన్ని చెదురుముదురు సంఘటనలు కొనసాగుతున్నాయి. ఆధార్ కార్డుతో ఉన్న మహిళలకు జీరో టికెట్ ఇస్తున్న కండక్టర్లు పురుషులకు కూడా జీరో టికెట్ ఇస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. టికెట్ కోసం పురుషులు డబ్బులు చెల్లించినప్పటికినీ కండక్టర్ జీరో టికెట్ ఇవ్వడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఇది కండక్టర్ తప్పిదమా.. లేక ప్రయాణికుల రద్దీ అనేది అగమ్య గోచరంగా ఉంది. దీంతో ఆర్టీసీ మరింత నష్టాలలో పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

పురుషుల కు జీరో టికెట్ ఆరోపణల దృష్ట్యా కరీంనగర్, హుజురాబాద్, జమ్మికుంట, తదితర ప్రాంతాలలో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టినట్లు సమాచారం. పురుషులు డబ్బులు పెట్టి టికెట్లు తీసుకొని నిలబడ్డ సంఘటనలు కూడా ప్రభుత్వం బేరీజు వేస్తుంది.
జీరో టికెట్ తీసుకున్న మహిళలు స్వేచ్ఛాయుతంగా వారికికేటాయించినసీట్లలో కూర్చోవడం గమనార్హం. కానీ పురుషులు డబ్బులు వెచ్చించి టికెట్ కొన్నప్పటికినీ సీట్లు దొరకకపోవడంతో కొంత విసుగు చెందుతున్నట్లు ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.
ఈ అంశాలపై టిఎస్ఆర్టిసి ఎండి సజ్జనార్ స్పెషల్ దృష్టి పెట్టినట్లు సమాచారం. దీంతో ఆ ప్రాంతాలలో బస్ కండక్టర్లు, డ్రైవర్లు, ప్రయాణికులు అప్రమత్తమైనట్లు తెలుస్తోంది.

# ఆరు సంవత్సరాల నుండి పట్టాదార్ పాస్ పుస్తకం కోసం రైతు నిరీక్షణ

- **తాసిల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు.**
- **పాస్ పుస్తకం రాకపోవడంతో ప్రజావాణిలో నేడు ఫిర్యాదు.**



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్ (ఆగస్టు 5):
మండల పరిధిలోని మోటమర్రి గ్రామానికి చెందిన మందా రవికుమార్ అనే రైతు తన భార్య మంద కృష్ణకుమారి పేరు మీద 2011 వ సంవత్సరంలో కొల్లిపాక వేణుగోపాలరావు అనే వ్యక్తి నుండి సర్వేనెంబర్ 73/ఆ/3 లో రెండు ఎకరాల 39 కుంటల వ్యవసాయ భూమిని కొనుగోలు చేయడం జరిగినది. తను కొనుగోలు చేసిన వ్యవసాయ భూమికి పట్టాదార్ పాస్ పుస్తకం కోసం తహసిల్దార్ కార్యాలయంలో అప్లై చేసుకోగా రెండు ఎకరాల 39 కుంటలకు కాను, ఒక ఎకరం 39 కుంటలు మాత్రమే పాస్ పుస్తకం రావడం జరిగినదని, మిగిలిన ఎకరం పొలం తన పొలం పక్కనే కొల్లిపాక జగ్గమ్మ ద్వారా కొనుగోలు చేసిన మోటమర్రి గ్రామానికి చెందిన గోదా లక్ష్మి భర్త స్వామి పేరు మీద పాస్ పుస్తకం రావడం జరిగినది. ఇదే విషయంపై 2018 వ సంవత్సరం నుండి నేటి వరకు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా కానీ తన సమస్య పరిష్కారం కావడం లేదని ఇప్పటివరకు సుమారు ఐదుగురు తహసిల్దార్లు మారిన తన సమస్య మాత్రం ఇలాగే ఉందని నేడు మండల కేంద్రంలో ప్రజావాణి ఏర్పాటుచే చేసిన సందర్భంగా తన సమస్యను ప్రజావాణిలో ఫిర్యాదు చేయటానికి వచ్చానని మీడియాకు తెలియజేయడం జరిగినది. తాను కొనుగోలు చేసిన వ్యవసాయ భూమి కొలిపాక వేణుగోపాలరావు పాత పుస్తకం పాటు తన కొనుగోలు చేసినట్లు అగ్రిమెంటు పాత పహానిలు అన్ని ఉన్నా కానీ, తనకు మాత్రం ఎకరం పొలం పాస్ పుస్తకం రావడంలేదని తాను కొనుగోలు చేసిన నాటి నుండి రైతుబంధు బ్యాంకులోరుణంఇవన్నీ కూడా తాను నష్టపోయినట్టు రైతు తెలిపారు.

# ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహావిష్కరణకు ఆహ్వానం

- **ఆగస్టు 6వ తేదీన..**
- **పట్టణ కార్పెంటర్స్ సంఘం ఆధ్వర్యంలో..**
- **బీసీ జేఏసీ నాయకులు నాగార్జున చారి,మారం శ్రీనివాస్,....**



జనసముద్రం న్యూస్,మిర్యాలగూడ, ఆగస్టు 5 :
ఆగస్టు 6వ తేదీన పట్టణ కార్పెంటర్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలఎదురుగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహావిష్కరణ జరగనుంది. ఈ సందర్భంగా స్థానిక బీసీ జేఏసీ నాయకులు అన్న భీమోజి నాగార్జున చారి, మారం శ్రీనివాస్ లు మాట్లాడుతూ .. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ని కలిసి మంగళవారం రోజు ఉదయం 8 గంటలకు ప్రొఫెసర్జయశంకర్ విగ్రహావిష్కరణకు ఆహ్వానిస్తూ తదుపరిముఖ్యమైననాయకులు స్థానికమున్సిపాలిటీ చైర్మన్ తిరునగర్ భార్గవ్, మాజీ శాసనసభ్యులు భాస్కర్ రావు, జూలకంటి రంగారెడ్డి , విజయసింహారెడ్డి , రేపాల శ్రీనివాస్ , అమరేందర్ రెడ్డి , తెలంగాణ జేఏసీ కన్వీనర్ ధర్మపాల్ రెడ్డి , టిడిపి బంటు వెంకటేశ్వర్లు , డిసిసి అధ్యక్షులు శంకర్నాయక్, మట్టి మనుషులు పాండురంగారావు , బిజెపి బంటు సైదులు సామాజిక వేత్త డాక్టర్ రాజు , చిలుమరి కృష్ణయ్య , పత్రికా, మీడియా వారు సిటీ కేబుల్ శ్రీనివాస్ , విలేకరులు అమిద్ , అస్లాం , తాళ్లపల్లి రవి , మాదుగుల శ్రీనివాస్ , మరియు మున్సిపాలిటీ కౌన్సిలర్లు, మేధావులు, గాయకులు, కళాకారులు, తెలంగాణ ఉద్యమ నాయకులు జయశంకర్ అభిమానులు, అన్ని సామాజిక ప్రజలు, కుల సంఘాలు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. విగ్రహావిష్కరణకు భారీ ఎత్తున తరలిరావాలని బీసీ జేఏసీ ఆహ్వానిస్తూ
ఈ కార్యక్రమంలో భాగంగా దాసరాజు జయరాజు, ఆర్ఎంపి గోవర్ధన్, కోళ్ల సైదులు, మండల అధ్యక్షులు ఈశ్వర చారి, సైదాచారి, అధ్యక్షు, కార్యదర్శి రామాచారి, మల్లికార్జున్, సభ్యులు లక్ష్మణచారి, వెంకటాచారి నాగేందర్, లక్ష్మణ్, అశోక్ చారి,ఫామోజీ రామాచారి తదితరులు పాల్గొన్నారు..

# అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నా మునుగోడు శాసనసభ్యులు





చౌటుప్పల్ జనసముద్రం న్యూస్ ఆగస్టు 05
చౌటుప్పల పట్టణ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అధ్యక్షతన జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లోమునుగోడుశాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటినా,
అనంతరం పార్టీ క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు వలిగొండ రొడ్డును నాలుగు వరుసల రోడ్డు నిర్మాణంకు సుమారు పది కోట్ల రూపాయల నిధులతో శంకుస్థాపన చేయడం జరిగినది.
10,వ వార్డులో కేంద్ర ప్రభుత్వ అమృత్ 2.0 నిధుల నుండి మంచినీరు వ్యవస్థను మెరుగు పరచడానికి ట్యాంకులు మరియు పైపుల నిర్మాణాల కోసం సుమారు 21 కోట్ల రూపాయల నిధులతో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్న పలు శాఖల అధికారులు
అనంతరం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ కు అతి చేరువులో ఉన్న చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధితోపాటు అన్ని రకాల మౌలిక వస్తువులు కల్పించి అభివృద్ధి చేస్తాము అని చెప్పారు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా ఉన్నా కానీ ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని మరియు సంక్షేమ పథకాలను అమలుపరుస్తుంది అని తెలిపారు
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వరనాయక్,డి ఇ మనోరమ, ఎ ఇ వెన్నల్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,నాయకులు మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ , మండల, టౌన్ అధ్యక్షులు, పాలకవర్గం సభ్యులు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు వివిధశాఖల అధికారులు అనధికారులు పాల్గొన్నారు

# డిండిలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం

జనసముద్రం ఆగస్టు 05:డిండి:-
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశానుసారం నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో సోమవారం స్థానిక ఎంపీడీవో ఏకుల డానియల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మన చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే నీటిని నిల్వ ఉంచుకోకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులచే ఎంపీడీవో ఆఫీసు నుండి బస్ స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ జంగయ్య, ఎస్ఐ రాజు పోలీస్ బృందం,వైద్య బృందం,పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, శివ,చెన్నయ్య విజయ్,రవి,శ్రీను,ఆంజనేయులు, స్థానిక మాజీ ఎంపీటీసీ రాధిక కృష్ణ,బాద మోని శ్రీనివాస్ గౌడ్, గడ్డమీది సాయి,ఎం.ఏ కలీం, బుసిపాక బాలయ్య, సందీప్,గ్రామపంచాయతీ సిబ్బంది బృందం,అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు,వీవోఏలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పసుల రవికుమార్ తన జన్మదిన సందర్భంగా వీర బ్రహ్మంగారి అనాధా ఆశ్రమంలో అన్నదానం



కరీంనగర్(జనసముద్రం న్యూస్):
ప్రముఖ సామాజికవేత్త కవి రచయిత ఇండియన్ ఐకాన్ అవార్డు గ్రహీత మహానంది అవార్డు పురస్కార గ్రహీత ఎక్సైజ్ కానిస్టేబుల్ పసుల రవికుమార్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం నగరంలోని వీరబ్రహ్మేంద్ర వృద్ధుల అనాధాశ్రమంలో అన్నదానం చేశారు.
అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.
ఆయన మాట్లాడుతూ ఏ దిక్కులేని అనాధలకు వృద్ధులకు సేవచేస్తే దేవుడికి సేవ చేసినట్లేనని భావనతో తనవంతుగాఅనాధాశ్రమంలోఉన్న వృద్ధులకు అన్నదానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వారి సతీమణి మల్లీశ్వరి కుటుంబ సభ్యులు కూడా పాల్గొని, వయోవృద్ధులకు అన్న పానీయాలు వడ్డించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ పటేలు, కార్యదర్శి కామినేని మధుసూదన్, రాచమల్ల సుగుణాకర్ పటేల్ ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాలనగర్ ఎస్ ఓ టి. పోలీసులు పరిధిలో 800 కిలోల గంజాయి స్వాధీనం

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం ఆగస్టు 05
SOTపోలీసులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 800 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ SOT, శంషాబాద్ పోలీసులు సంయుక్తంగా జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు.
పట్టుపడిన డ్రగ్స్ విలువ రూ.2 కోట్ల 94 లక్షల 75 వేల రూపాయలు ఉంటుందని పోలీసులు తెలిపారు. 800 కేజీల గంజాయి కంటెయినర్ లో ఒరిస్సా నుంచి మహారాష్ట్ర హైదరాబాద్ మీదుగా తరలిస్తున్నారని విచారణలో తేలింది.
కంటెయినర్ లో ఇంత పెద్ద ఎత్తున గంజాయి తరలిస్తూ పట్టుపడటం ఇదే తొలిసారి. ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. అరకు కు చెందిన మెయిన్ పేడ్లర్ రాము పరారీలో ఉన్నాడు. ఇతను పెద్ద మొత్తంలో గంజాయిని ఇతర రాష్ట్రాలకు సప్లై చేస్తుంటాడని పోలీసులు వెల్లడించారు. కమీషన్ ఎజెంట్ కం ట్రాన్స్పోర్టర్ గా ఒడిశా కి చెందిన సోమ్ నాథ్ ఖారా ఉన్నాడు.
అతను గతంలో గంజాయి రవాణా చేస్తూ అరెస్ట్ అయ్యాడు. మెయిన్ పెడ్లర్ కం రిసీవర్ సురేష్ మారుతి పాటిల్ పరారీలో ఉన్నాడు. డి సి ఎం. డ్రైవర్ లు సంజీవ్ విఠల్ రెడ్డి, హెూల్లప్ప, సప్లయర్ సునీల్ ఖోస్లా, జాగ సునా లను అరెస్ట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# యాదాద్రి ఆలయ ఎలక్ట్రిసిటీ ఈఈపై సస్పెన్షన్ వేటు



యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.05)
జనసముద్రం న్యూస్
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఎలక్ట్రిసిటీ ఈఈ రామారావును సస్పెండ్ చేసినట్లు ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు.దేవస్థానం విద్యుత్ విభాగంలో పనిచేస్తున్న 12 మంది ఒప్పంద ఉద్యోగులు వ్యక్తిగత కారణాలతో జాబ్ మానేశారని,వారి స్థానంలో కొత్త వారిని తప్పు దోవలో ఉద్యోగాల్లో చేర్పించాలని విచారణలోతేలడంతో సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలిపారు. ఇంచార్జ్ ఈఈగా దయాకర్ రెడ్డిని నియమిస్తున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు



కూకట్ పల్లి ప్రతినిధి, జనసముద్రం ఆగస్టు 05
సోమవారం కేపిహెచ్బి డివిజన్ లోని 3వ ఫేస్ సంఖ్య ఆసుపత్రి వద్ద స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే ఆస్తి పర్యావరణాన్ని కాపాడటమే అని ... ప్రతి ఒక్కరు చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు...అనంతరం కె.పి.హెచ్.బి డివిజన్ 9వ ఫేస్ మయూఖ హెూటల్ పక్కన ట్రీ పార్కును కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు పరిశీలించారు..
ఈ కార్యక్రమంలో డి సి రమేష్, డా.సోలమన్, యు బి డి పద్మనాభం, డివిజన్ అధ్యక్షులు కృష్ణా రెడ్డి మరియు నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు..

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం ఆగస్టు 05:
పచ్చదనం కార్యక్రమంలో భాగంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సమత నగర్ కాలనీ లో నిర్వహించిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ , డీసీ కృష్ణయ్య , ఏ ఎం ఓ హెచ్ శ్రీమతి మమత , కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు గార్ల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలునాటినఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు..

# శివాలయాలలో శ్రావణ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు



ఆగస్టు 5 (జనసముద్రంన్యూస్ చింతపల్లి ):
శివనామ స్మరణతో మారుమోగిన శివాలయాలు . శ్రావణమాసం సోమవారం మొదటి రోజు సందర్భంగా శివాలయాలలో భక్తులు పోటెత్తారు. చింతపల్లి మండల వ్యాప్తంగా శివాలయాలలో వేకువ జాము నుంచే భక్తులు శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారిశ్రీకాంత్శర్మ ,పాండియన్ పంతులు,పోల.అశోక్ తదితరులు ఉన్నారు.
అదేవిధంగా చింతపల్లి మండలంలోని రాజరాజేశ్వరి దేవాలయం సాయిబాబా దేవాలయంలో శ్రావణ సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాల్ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఆయా దేవాలయాలలో తీర్థప్రసాదాలు అందజేశారు. దేవాలయ కమిటీ చైర్మన్ ఊరే .లక్ష్మణ్, సాయిబాబా గుడి చైర్మన్ మంచికంటి. ధనుంజయ గుప్తా , మాజీ ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్ , మాజీ జెడ్పిటిసి కంకణాల. ప్రవీణ వెంకటరెడ్డి, మాల్ ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడు వాసా. శ్రీనివాస్ ,పలువురు ప్రజలకు మొదటి శ్రావణ సోమవారం శుభాకాంక్షలు తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram